Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 337

ఆంధ్రపత్రిక

FOUNDER DESOBHARAKA K. NAGESWARA RAO

బుధవారం 9-3-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసా

ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రు. న.పై.		రు. న.పై.
సంవత్సర చందా	28 00	3 మాసముల చందా	7 00
6 మాసముల చందా	14 00	వెల చందా పోస్టుద్వారా	2 50

వెలచందా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని లోకలుగా 2 40
విడిప్రతి కొనదలిస్తే 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS

సమాజవికాస కృషిలో దేశం మొత్తంమీద ఆంధ్రదే అగ్రస్థానం

వచ్చేఏడాదికార్యక్రమాలకు రు 5 కోట్ల పద్దు ప్రతిపాదిస్తూ ప్రణాళికశాఖమంత్రి ప్రకటన

గో.రా.బృందం అరెస్టు

రాష్ట్ర శాసనసభలో ప్రవేశించకుండా చర్య

హైదరాబాద్, మార్చి 8:— శాసనసభలో ప్రవేశించి పార్టీ రహిత ప్రభుత్వస్థాపన గూర్చి పట్టునకు సచ్చిదప్పాలనే యత్నము సాగనివ్వకుండా పోలీసులు ఇవాళ సర్వోదయ వాయకుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు. మరో 8 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

సభాపతి శ్రీ కాళేశ్వరరావు యీ విషయాన్ని శాసనసభలో ప్రకటించి, సర్వోదయ వాయకుడిని బహుశా శాసనక్రమం పకలేనేయవన్నవిచెప్పారు.

శ్రీ రామచంద్రరావును నిన్న తమ ఇంటికి పిలిపించి మాట్లాడినట్లు శ్రీ కాళేశ్వరరావు తెలియజేశారు. రాజ్యాంగమును మనపరించి శాసనసభ పనిచేస్తున్నదనీ, పట్టునకు అన్యథా ప్రవర్తించటానికి వీలు లేదనీ సభాపతి పట్టునకు చెప్పారు.

ఉన్న కొద్దిదోషాలు అధికార వికేంద్రీకరణతో తీరిపోతాయని రంగారెడ్డి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8: సమాజవికాస కార్యక్రమాలను అమలు జరపడంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం వహించి వున్నదని, ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ విడతల రంగారెడ్డి నేడు శాసనసభలో ఈ సర్వికక్రింద రు 4,49,96,000 లకు పద్దులు ప్రతిపాదిస్తూ తెలియజేశారు.

ఈ సమాజ వికాస కృషి ఇంత బాగా జరిగిందంటే ఇందుకు కారణం ప్రజలు, ఆ బ్లాకుల ప్రాంతాలు, కార్యక్రమాలు నడిపిస్తున్న ఉద్యోగులు అని శ్రీ రంగారెడ్డి వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: 'ఇప్పుడు ఈ కార్యక్రమంవిషయంలో ఒకమార్పు వస్తోంది. వీటిని అమలుజరపవలసిన బాధ్యతఅంతా పౌరసంస్థల మీద పడుతున్నది. ఆ సంస్థల్లో దాదాపుగా పట్టునలంతా వున్నారు. ఇక ఈ సంస్థలు పటుత్వంతో పనిచేసి కార్యక్రమాలు అమలుజరిపి ప్రజలకు ఇతోధికమైన బాధ్యతను చేకూర్చవలసి వుంది."

సమాజవికాస కార్యక్రమ నిర్వహణపై వచ్చిన విమర్శలకు జవాబు చెబుతూ శ్రీ రంగారెడ్డి ఇలాఅన్నారు: 'ఈ విమర్శలు రెండురకాలుగా వున్నాయి. (1) జిల్లాపట్టుల్లో ఈ కార్యక్రమాల ప్రయోగం అసమంజసంగా వుంటున్నది. (2) ఇందుకు సంబంధించిన పథకాలు జరిపిందటంలో నెమ్మదితనానికి గురుకావటంవల్ల ఫలితాలు అంతంతమాత్రముగా వుంటున్నాయి. (3) ప్రజల దృష్టిలో సమాజోద్యోగులు దృక్పథములోను మార్పు తీసుకురావాలని పెట్టుకున్న ప్రయోజనం ఎంతమాత్రము నెరవేరలేదు.

ఈ విమర్శలలో కొంత నిజం లేకపోలేదు. కొన్నికొన్నచోట్ల ప్రజలకు ఈ కార్యక్రమాలలో ఉత్సాహం పుట్టనూటకూడా నిజమే. అయితే ఇప్పుడు ఆ దోషాలను పరిహరించేందుకే అధికార వికేంద్రీకరణ కార్యక్రమానికి పూనుకున్నాము.

రాష్ట్రంలో సమాజవికాస కార్యక్రమం ప్రారంభమైన దగ్గరనుంచి ఇప్పటిదాకా దానిపరిణామాన్ని సమీక్షిస్తూ ప్లానింగ్ మంత్రి ఇల్లా అన్నారు: రాష్ట్రంలో 26 వేల గ్రామాలు వున్నాయి. ఇందులో 14 వేల 286 గ్రామాల్లో పంచాయతీలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఈ పంచాయతీలను ఉపయోగించుకొని ఈ కార్యక్రమాన్ని అమలు జరిపించాలని చూస్తున్నాం. అందుకే పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్‌లకు కొన్ని అధికారాలు బాధ్యతలు తప్పగించాం. వీటిని నిర్వహించటానికి భవం కూడా సమకూర్చాము!

ఆరువాతి ప్రణాళిక మంత్రి ఈ స్థానిక సంస్థలకు బడ్జెటులో ఊడవారించబడిన సహాయం వివరాలను పట్టి వారికి తెలియజేశారు.

ఈ కార్యక్రమాలు నడిపించేందుకు గాను ఆయా ఉద్యోగులకు శిక్షణ ఇప్పించటానికి జరుగుతున్న ఏర్పాట్లను కూడా పేర్కొన్నారు.

కేంద్రం ఇచ్చిన సహాయంతో పల్లెపట్టులలో గోడౌన్‌నిర్మాణం చురుగ్గా సాగుతున్నదని వచ్చేసంవత్సరం కూడా ఈ కార్యక్రమము అమలు జరుగుతుందని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు. "ఇక ఇప్పుడు స్థానిక అభివృద్ధి పనులను పల్లెపట్టు లభివృద్ధి సహకార కార్యక్రమాలను జిల్లా పరిషత్తులపరం చేయ లచురున్నాం. రేపు ఏప్రిల్ నుంచి ఈ బాధ్యత అంతా వారిమీద పడుతుంది! అన్నారు.

ఆయుర్వేదం పరీక్షలు

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల బహిష్కరణ

హైదరాబాద్, మార్చి 8. ఆయుర్వేదం పాఠ్యక్రమంలో పార్శ్వకాజీ నవీన వైద్యం చేర్చనందుకు అసమ్మతిగా ఇవాళనుంచి తరగతులను, పరీక్షలను బహిష్కరించాలని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నిశ్చయించారు.

కుమారి ప్రమీల సంగేకర్ అధ్యక్షతను గతశనివారం జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో మార్చి 20 నుంచి యూనియన్ సభ్యులు ఆమరణాంత ఉపవాసదీక్ష పూనాలని నిర్ణయించారు. సంతకములు చేసిన కోర్కెల పత్రాన్ని వైద్యశాఖ నుంచి తీసుకుంటే తమ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సిద్ధమవుతారని విద్యార్థులు నమ్ముతున్నారు.

పనామా విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం జె. మొరెనో ఈ 7-వ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. శ్రీ మొరెనో భారతదేశంలో నాలుగు రోజులు ఉంటారు.

భాయీసాబ్

"ఎందుకీ నల్లజెండాల తతంగమనేవా మీప్రశ్న? భాఎన్ లై వస్తున్నాడు కదా! మంచి గిరాకీ తగిలితీరుతుందనే"

ఆంధ్ర ప్రభుత్వంచే మెడికల్ స్టోర్స్

ఆస్పత్రులకు మందుల సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాటు: శ్రీ రాజు వెల్లడి

హైదరాబాద్, మార్చి 8: రాష్ట్రంలో ఆస్పత్రులకు కావలసిన మందులు, పరికరాలు వగైరాలను సరఫరా చేసే నిమిత్తం మెడికల్ స్టోర్సును ఏర్పాటు చేయదలచినట్లు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. జి. రాజు ఇవాళ శాసనసభలో ప్రకటించారు. ప్రస్తుతము ఈసరకులను మద్రాసు మెడికల్ స్టోర్సునుంచి తెప్పించుకుంటున్నారని చెప్పారు.

సుంకులు పన్నులలో ఆలస్యం అవుతున్నట్లు జిల్లా ఆస్పత్రులనుండి ఫిర్యాదులు ఏమీ లేనట్లు వైద్యారోగ్యశాఖ డైరెక్టరు ద్వారా తెలుస్తున్నదనీ శ్రీ రాజు అన్నారు. తెలంగాణా ఆస్పత్రులకు కావలసిన సుంకులను హైదరాబాదులోని మెడికల్ స్టోర్సునుండే తెప్పిస్తున్నారు. ఆంధ్రలోని ఆస్పత్రులకు కావలసిన మందులను మద్రాసులోని మెడికల్ స్టోర్సునుండి తెప్పిస్తున్నారు. సుంకులవల్లను క్రింద ఆస్పత్రులకు పరిఫరాచేసే సుంకులను సుంకు లేబొరేటరీలో తనిఖీ చేయవలసివుంది. మద్రాసు మెడికల్ స్టోర్సులో అల్లాంటి సౌకర్యం వుంది. హైదరాబాద్‌లో అల్లాంటి స్టోర్సు ఏర్పాటుకావలసిన అవసరాన్నిగుర్తించి ఈ సంవత్సరంలో కొంత దర్యాప్తుకూడా జరిగింది" అని ఆరోగ్యశాఖమంత్రి చెప్పారు.

శ్రీ సి. సంజీవరావు నాయుడు

ఆంధ్ర హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 7: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రస్తుతము అదనపు న్యాయమూర్తిగా వుంటున్న శ్రీ సి. సంజీవరావు నాయుడును ఛాంబర్ సు తన్నుస్థుటనుండి అదే కోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమించారు.

ఉమ్మడి సేద్యానికి నిబంధనలు

ఉప ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7:— ఉమ్మడి వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం త్వరలో నిబంధనలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలో 45 లక్షల ఎకరాల బంజరు వుందనీ దీనిని భూమిలేని వారికి పంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా వుద్యమం ప్రారంభమవుతుందని చెప్పారు.

కోయంబత్తూరు, మార్చి 7: అన్నామలై పరిత్ర ప్రాంతంలో ఒక అంజి విరిగిపడి 7గురు పనివాళ్ళు నిన్న చనిపోయారు. ఏకాంబాకుళం డాం వద్ద రోడ్డు నిర్మాణంలో పని చేస్తున్న కార్మికులు వీరు.

మట్టి క్రమ్ముతుండగా 80 అడుగులో ఎత్తున ఉన్న ఒక మట్టికట్ట క్రితంరాత్రి వాన వల్ల విరిగి కిళ్ళమీద పడింపటం.

యర్రవాడ సెంట్రల్ జైలులో కొట్లాట: ఒక ఖైదీ మృతి

జైలర్‌కు, మరొక ఖైదీకి తీవ్ర గాయాలు

పూనా, మార్చి 7: ఇవాళ యర్రవాడ సెంట్రల్ జైలులో కొట్లాటవల్ల ఒక ఖైదీ మరణించాడు. ఒక జైలు ఉద్యోగి, ఇంకొక ఖైదీ తీవ్రంగా గాయపడ్డారు.

జయన్నాథ వెంకటేశ్ అనే ఖైదీ, జైలర్ గురు జూనా వాడిగా ఉన్న ఒక సమయంలో కడుపులో పొడిచాడట. ఈ సంఘర్షణలో అతనికి తీవ్ర గాయాలు తగిలాయట. ఆ తరువాత ఇతడు తలపై ఒలమైన దెబ్బతగిలి కిందపడ్డం ఎముక విరిగింది. అతణ్ణి ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు కాని ఇద్దరూ కోలుకోక మధ్యలోనే మరణించారు.

ఇదివరకే ఖైదీ అయిన జైలర్ ను అస్పత్రికి తీసుకొనివెళ్ళి శస్త్రచికిత్స చేయించారు మహమ్మద్ అనే మరొక ఖైదీ బాగా గాయపడి ప్రమాదకరంగా ఉన్నాడు.

పూనా కలెక్టరు శ్రీ పి.సి. కోటక్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మిరాండా సెంట్రల్ జైలుకు వెళ్ళి కొట్లాట జరిగినచోటు చూచారు.

ఆయుర్వేదం పరీక్షలు

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల బహిష్కరణ

హైదరాబాద్, మార్చి 8. ఆయుర్వేదం పాఠ్యక్రమంలో పార్శ్వకాజీ నవీన వైద్యం చేర్చనందుకు అసమ్మతిగా ఇవాళనుంచి తరగతులను, పరీక్షలను బహిష్కరించాలని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నిశ్చయించారు.

కుమారి ప్రమీల సంగేకర్ అధ్యక్షతను గతశనివారం జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో మార్చి 20 నుంచి యూనియన్ సభ్యులు ఆమరణాంత ఉపవాసదీక్ష పూనాలని నిర్ణయించారు. సంతకములు చేసిన కోర్కెల పత్రాన్ని వైద్యశాఖ నుంచి తీసుకుంటే తమ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సిద్ధమవుతారని విద్యార్థులు నమ్ముతున్నారు.

మధ్యవర్తి పరిష్కారానికి ఒప్పుకుంటేనే సమ్మె విరమణ

స్టేట్ బ్యాంక్ సిబ్బంది పరతు

బొంబాయి, మార్చి 7: సమరస పరిష్కారం నిమిత్తం సంప్రతింపులు ప్రారంభించాలని తమకు మనస్ఫూర్తిగా వున్నట్లు స్టేట్ బ్యాంకు యాజమాన్యం ప్రాతమూలకంగా భరవసా ఇచ్చేటట్టయితే నాల్గురోజుల నుంచి సాగుతున్న సమ్మెను విరమించటానికి తాను సిద్ధంగా వున్నట్లు స్టేట్ బ్యాంక్ సిబ్బంది ఫెడరేషన్ ప్రకటించింది.

ఆ భరవసా ఇచ్చినదాటినుంచీ 7 రోజులలోగా పరిష్కారం సాధ్యం కాకపోతే, ఫెడరేషన్‌కూ యాజమాన్యానికీ వున్న వివాదం అంతటినీ స్వచ్ఛందంగా మధ్యవర్తి పరిష్కారానికి (ఆర్బిట్రేషన్)వదలటానికి యాజమాన్యం ఒప్పుకోవాలనికూడా ఫెడరేషన్ కోరింది.

సమ్మె విరమణను ఈ షరతులను వెల్లడిస్తూ ఫెడరేషన్ కార్యకర్తలు ఈ ప్రకటన చేశారు.

తమ కోర్కెలు 'గొంతెమ్మ కోర్కెలు' కావంటూ, అవి అసంతృప్తమో, అవాస్తవికమో అసంబద్ధమో పరిష్కరిస్తే తేల్చవలని కూడా ఆయన అన్నారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇట్లా వుంది: మా కోర్కెల జాబితాను తీయగా చేసేటప్పుడు అన్ని విషయాలూ జాగ్రత్తగా ఆలోచించాము. బ్యాంకు పనిఅవుతున్న ఖర్చు ఎంత? దేశంలో ఆర్థిక పరిస్థితి ఎలా వుందో? వివిధ ప్రాంతాలలో ఫెడరేషన్ సభ్యులను ఎటి ఇబ్బందులు వుంటున్నాయో? ముఖ్యంగా 4-వ తరగతికి చెందిన ప్రాంతంలో ఎట్ట ఇబ్బందులు వుంటున్నాయో? ఇవన్నీ ఆలోచించాం. ఈ 4-వ తరగతి ప్రాంతంలో కంతిపాలాలాకు అదితిర ప్రభుత్వశాఖలు ఉద్యోగులకంటే ఈ బ్యాంకు ఉద్యోగులకు తక్కువ జీతం ముడుతోంది.

ప్రతి యేడాది బ్యాంకు పెద్ద పెద్ద మొత్తాలను రహస్య నిల్వలకు, జమకడుతోంది. ఆ రహస్య నిల్వల మొత్తం ఇప్పుడు అపారంగా వుంది. ఈ యేడాది లాభనష్టాల కౌతాకు జమపడిన మొత్తం 55.87 లక్షల రూపాయలు.

మొత్తంలాభాలలో కొంతభాగాన్ని సవరపరచకుండా ఆ రహస్య నిల్వలకు జమ వేసినమీదట. కొలించిన మూలధనంపై నూటికి 8ర పంతుల పైచిలుకు నికరలాభం కౌనపరుస్తున్న ఈ సంస్థ ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇవ్వగలిగితే కూడా తీసుకు లేదనటం వింతగావుంది.

ఈ సమ్మెవల్ల ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తున్నాము. వారంతా రిజర్వుబ్యాంకు ఏర్పాటుకు ఒప్పుకొని స్టేట్ బ్యాంకు యాజమాన్యాన్ని కోరవలసిందిగా ప్రజలకు మా ప్రార్థన.

సమ్మె పరిస్థితి

బొంబాయి, మార్చి 7: స్టేట్ బ్యాంకు తాబూకు 50 బ్రాంచీలు ఇవ్వాళ పూర్తి సిబ్బందితో తెరవబడినట్లు బ్యాంకు యాజమాన్యం ప్రకటించింది.

మరొక 100 బ్రాంచీలలో కొంత సిబ్బంది వచ్చి హాజరైనారట.

మిగతా 677 బ్రాంచీలలో సమ్మె యథాప్రకారం పూర్తిగా జరిగిందట.

సూపర్వైజరీ, ప్రొబేషనరీ సిబ్బంది సహకారంతో అన్ని బ్రాంచిలలోనూ అత్యవసరపు పనులు నిర్వహించబడుతున్నాయట.

రాజకీయ బాధితులకు భూమి కేటాయింపు

జిల్లాలవారీ వివరాలు

హైదరాబాద్, మార్చి 7: ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ రాజకీయ బాధితులకు ఇచ్చిన భూమి వివరాలను తెలియజేశారు.

శ్రీకాకుళములో 1688. విశాఖపట్నం 782, తూర్పుగోదావరి 1901. పశ్చిమగోదావరి 6826, కృష్ణా 2146 నెల్లూరు 1378 చిత్తూరు 767, అనంతపురం 1869, కడప 809 కర్నూలు 4948 ఎకరాలు రాజకీయ బాధితులకు కేటాయించినట్లు మంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే పని కడపజిల్లాలో పూర్తి అయిందనీ, మంత్రి తెలియజేశారు.

ఇటలీలో భూకంపం

ఇళ్లల్లోనుంచి ప్రజల పలాయనం

ఫొరెన్సు (ఇటలీ), మార్చి 7 ఇక్కడికి సమీపంలోని కొండప్రాంతంలో నేటి తెల్లవారుఝామున రెండుపార్లు భూమి కంపించింది. అక్కడ గ్రామీణులు తమతమ ఇళ్లలోనుంచి వెలుపలికి పరుగెత్తుకొని పోయారు.

ఈ భూకంపంమూలంగా నష్టంఏమీ సంభవించలేదని ఫ్లొరెన్సు పరిశోధనాలయం పేర్కొన్నది.

అంతకుముందే భూకంపాన్ని పురస్కరించుకొని మధ్యధరా ప్రాంతంలో భూకంపాలు సంభవిస్తాయని ఇటాలియన్ శాస్త్రజ్ఞుడు క్రింటెవారం జోస్యం చెప్పారు.

ఫిలిప్పైన్‌లలో

మనిలా, మార్చి 7 ఉత్తర ఫిలిప్పైన్‌లలోని లావోగ్ అనేపట్నంలో నేటి రాత్రి 12 సెకండ్లపేపు భూమి కంపించిందని ఫిలిప్పైన్ వార్తాసంస్థ పేర్కొన ప్రకటనచేసింది సమాచారం సంభవించినట్లు ఎలాంటవార్తలూ రాలేదు.

అగాదీర్ వద్ద కొత్తగా రెండు సుడిగుండాలు

రాబాట్, మార్చి 7: అగాదీర్‌కు రెండు మైళ్ల దూరంలో జరుగుతున్నట్లు కొత్తగా రెండు సుడిగుండాలు కనిపించినట్లు పేడు తెలియవచ్చింది.

ఇవి ఎటా కృత్రిమ భూభౌతికశాస్త్ర నిపుణులు చెప్పలేక పోతున్నారు.

క్రీ శ కు రి ము ల 25, విశాఖ 86, తూర్పుగోదావరి 15, పశ్చిమగోదావరి 613, కృష్ణ 174 కర్నూలు 125, నెల్లూరు 3 కడప 1 చిత్తూరు 11, అనంతపురంలో 4 కేసులు ఎక్కువగా నమోదయ్యాయని ఆరోగ్యశాఖ మంత్రి తెలియజేశారు.

శ్రీశైలం, పోచంపాడు

ప్రభుత్వ దృక్పథంలో మార్పు లేదని శ్రీ అల్లూరి హామీ

హైదరాబాదు, మార్చి 8: శ్రీశైలము, పోచంపాడు తదితర ప్రాజెక్టుల విషయంలో ఇప్పటి ప్రభుత్వానికి, శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వానికి దృక్పథంలో వ్యత్యాసం ఏమీ లేదని పబ్లిక్‌వర్కు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవాళ శాసనసభలో స్పష్టంచేశారు.

శ్రీయుతులు సి. అనున్న రాజాప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఈ ప్రకటన చేశారు.

అంతకుముందు శ్రీయుతులు రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీశైలము జల విద్యుత్ పథకమును త్రివేణీ ప్రణాళికలో అమలుజరుపుదలపెట్టుట, పోచంపాడు, పాలకుర్తి ద్వితీయ ప్రణాళికలో చేర్చవలసిందిగా ప్రణాళికా కమిషనుకు పంపుతామని కోరినట్టు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చెప్పారు. ప్రణాళికా కమిషనుకు సంఘము నుండి ఇంకా జవాబురాలేదన్నారు.

ఈరెండు ప్రాజెక్టులకు సంబంధించిన సర్వేపని పూర్తి అయిందనీ శ్రీశైలము ప్రాజెక్టుకు రు 4977 కోట్లు పోచంపాడు ప్రాజెక్టుకు రు 15.25 కోట్లు ఖర్చవుతుందని మంత్రి తెలియజేశారు.

శ్రీశైలము ప్రాజెక్టు ద్వారా 3 లక్షలు, జూరాలప్రాజెక్టు ద్వారా 1 లక్ష 65 వేలకలో నీటి విద్యుచ్ఛక్తి తయారు అవుతుంది శ్రీశైలము ప్రాజెక్టుక్రింద నీటి పారుదల అవకాశాలు పరిశీలనలో వున్నాయి. పోచంపాడు ప్రాజెక్టు క్రింద 8 లక్షల 60 వేల ఎకరాలు సాగు అవుతుందని అంచనా అని పబ్లిక్ వర్కు మంత్రి చెప్పారు.

శ్రీశైలము ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళిక అమరుపరిలో చేర్చుటకు కృషి జరుగుతున్నట్లు పూర్వపు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారని ఇప్పటి మీటింగులో అలాంటి హామీ లేదని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అన్నారు.

ఎలెక్ట్రిక్ ఇంజన్ల సామగ్రి దిగుమతి

లండన్, మార్చి 7: 3600 హార్స్ పవర్, 1500 వోల్టులకు గలిగిన 10 ఎలెక్ట్రిక్ ఇంజన్ల నిర్మాణానికి కావలసిన ఎలెక్ట్రిక్ పామర్లు, ట్రాక్టీ 5 మోటార్లు దిగుమతికోసం రైల్వే బోర్డు తమకు కంట్రాక్టు ఇచ్చినట్లు ఒక బ్రిటిషు కంపెనీ వల్లడించింది.

రంగూన్‌కు నేపాల్ ప్రధాని ప్రయాణం

కలకత్తా, మార్చి 7: నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ బి. పి. కొయిరాలా ఈ మధ్యాహ్నం విమానంలో కయలు దేరి రంగూన్ వెళ్ళారు. ఆయన వెంట విదేశీయాంగ మంత్రి శ్రీ ఎస్. పి. ఉపాధ్యాయ, విదేశాంగశాఖ కార్యదర్శి జి. ఎం. సింగ్, సీనియర్ సైనికోద్యోగి శ్రీ ఎస్. పి. థాపా, ఇంకా కొందరు ఉద్యోగులు వెళ్ళారు.

రంగూన్‌లో 2 రోజులుండి మార్చి 9వ శ్రీ కొయిరాలా హాంగ్ కాంగ్‌కు తరిగి వెళ్ళారు. ఆయన రెండు వారాలపాటు కడుపుతారని తెలుస్తోంది.

శ్రీ పద్మ టాకీస్
తిరువాపమయూరి (అడయారు సమీపము) నందు
8-3-60 మంగళవారం నుండి
తిరిగి ప్రదర్శింపబడుచున్నది.
"శభాష్ రాముడు" (తెలుగు)
ఎస్. టి. రామారావు, కెలంగి, గిజ. కెవకి. మ॥
రోజుకు రెండు ఆటలు: 6-30 & 9-30 P. M.
ఆంధ్రదేశములో శతదినోత్సవములు జరుపుకొన్న చిత్రరాజము.

నేడే చూడండి
మాహిమీ వారి
రాజమకుటం
నిర్మాత: బి.యన్.రెడ్డి
ఆంధ్ర ప్రదేశమందంతటా ప్రదర్శింపబడుచున్నది....

బహుమతి బాండ్ల పథకం

ఋగ్వేదంనుంచి ఫణిక్కర్ ఉదాహరణం

న్యూఢిల్లీ, మార్చి 7: భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బహుమతి బాండ్ల పథకాన్ని సమర్థించడానికి, సర్దార్ కె. ఎం. పణిక్కర్ ఇవాళ రాజ్యసభలో, ఋగ్వేదంనుంచి, మహాభారతంనుంచి ఉదాహరణలు పేర్కొన్నారు.

బహుమతి బాండ్లపథకంకూడా జూదానికంటిదేనని కొందరు సభ్యులు విమర్శించినందున సర్దార్ పణిక్కర్ భారతదేశానికి జూదం ఏమీ కొత్తకాదని, ఋగ్వేదంలోనూ, మహాభారతంలో పాచికలాడటం ఉన్నదనీ, ఇటీవల వచ్చిన సనాతనవ్యక్తితో తప్ప, మామూలుగా చూస్తే జూదం మానవ సామాన్య వ్యవహారాలలో ఒకటే అని జవాబు చెప్పారు.

వేలంనోటీసు

గోరంట్ల పంచాయితీ
(అనంతపురంజిల్లా)

గోరంట్ల పంచాయితీ. వారపు సంతకు రాక్టట్లు మరియూ బస్ స్టాండులో 1960-61 సంవత్సరానకు సుంకములు వసూలు చేయు హక్కులు 19-3-1960 వ తేదీ శనివారము మధ్యాహ్నము 3 గంటలకు గోరంట్లపంచాయితీ ఆఫీసునందు, ఎక్స్క్యూటివ్ ఆఫీసరుగారి చే, బహిరంగ వేలం వేయబడును. పాల్గొనదలచినవారు, అందుకు నిర్ణీతమైన డిపాజిట్లు చెల్లించి పాటపాడవలెను. ఇతర అన్ని వివరములు, ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకోవచ్చును.

(సం) బి. నరసింహరావు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్,
గోరంట్లపంచాయితీ, 2-3-60.

75 రోజులు కాశీ, బదరీ, కాశ్మీరు, పంచద్వారకల యాత్రి

శ్రీరంగనాథయాత్రా స్పెషల్

16-4-60 బంగారు పేటనుండియును
20 4-60 నెల్లూరునుండి బయలుదేరును.

1 వ తరగతి ... రు. 850/-
3 వ తరగతి ... రు. 475/-

టిక్కెట్టు 1 కి 50 రూ. పంపి సీట్లు రిజర్వు చేసికొనుడు.

ఈ యాత్రతో శ్రీ శ్రీ సీతాకృష్ణదాస స్వాములవారు శ్రీవ్యవస్థలో విచ్చేయుదున్నారు. నిత్యము గీతాపారాయణ భజనలు జరిపెదరు.

వివరములకు:
శ్రీ రంగనాథయాత్రా స్పెషల్ సర్వీసు, 21/852, దాదివారివీధి, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు

పెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన సామగ్రిని సప్లయి చేయుటకు వేరు వేరుగా సీల్డు కవరులో పెండర్లను సూపరింటెండింగు ఇంజనీరు, (కన్‌స్ట్రక్షన్) కర్నూలు వారికి తమ ఆఫీసులో దాఖలు చేసికొనవలెను. వివరణ సామగ్రి పేరు స్పెసిఫికేషన్ నెం. నెం.

1. 'ఏ' సబ్‌స్టేషన్ డిస్ట్రిబ్యూషన్ పోల్స్ 13/60
2. అల్యూమినియం వైయింటు 14/60
3. రెడ్ ఆక్సైడ్ పెయింటు 15/60
4. ఎల్. టి. పిన్ ఇన్సులేటర్లు 16/60
5. ఎల్. టి. పాకెట్స్ 17/60
6. ఫ్యూజ్ యూనిట్స్ 200 ఆంప్స్ 18/60
7. ఫ్యూజ్ యూనిట్స్ 100 ఆంప్స్ & 50 ఆంప్స్ 19/60
8. జి. వి. స్టే వైర్ 7/14 20/60
9. ఎం. ఎస్. బోల్టులు, నట్లు 1½" X 5/8" 21/60
10. కాపర్ నెం. 6. వైర్ 22/60
11. కాపర్ నెం. 2 వైర్ 23/60
12. అల్యూమినియం వైండింగ్ వైర్ నెం. 8 24/60
13. కాపర్ స్ట్రిప్ 1¼" X 3/32" 25/60

పై తెలిపిన అయిటములలో 1 నుండి 6 వరకుగల అయిటమునకు 6-4-60 తేదీన మధ్యాహ్నం 2 గంటల వరకు పెండర్లు గానలు చేసికొనబడి, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. 7 నుండి 13 వరకుగల అయిటమునకు 7-4-60 తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు పెండర్లు గానలు చేసికొనబడి, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. ఈ పెండర్లు అప్లికేషన్ వారు కోరిన పెండర్ల సమక్షమున తెరువబడును. ఒక్కొక్క అయిటమునకు స్పెసిఫికేషనులు, షెడ్యూలుల కాపీలు వేరు వేరుగా పొందవలెను. సదరు కాపీల వెల 1 టికి రు 2-04 వంతున 30-3-60 తేదీవరకు మరియు రిజర్వుద్వారా చెల్లించి, కన్‌స్ట్రక్షన్-సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ఆఫీసునందలి చీఫ్ అకౌంటెంటుగారి ద్వారా పొందవలెను. అటు తరువాతి 6-4-60 తేది మధ్యాహ్నం 1 గంటవరకు, కర్నూలునందలి సూపరింటెండింగు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ వారి ఆఫీసు కౌంటరుదగ్గర రిక్కముగా చెల్లించి పొందవచ్చును.

స్పెసిఫికేషన్ ఫారములకొరకు ఇతర వివరములు పంపు పొమ్ము అంగీకరింపబడును.

సూపరింటెండింగు ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్, కర్నూలు.

ఫిబ్రవరి 21 వ తేదిన బొంబాయిలో జరిగిన ఏ. సి. సి స్పోర్ట్స్‌లో వ్యక్తి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్న శ్రీ సింప్లీకయో డసిల్వాను శ్రీమతి ఎఫ్. పి, ఆంటియా షీల్డును బహూకరించినప్పటి చిత్రం.

క్రీడారంగం

వియత్ నామ్‌పై భారతజట్టు గెలుపు

టేబుల్ టెన్నిస్ మొదటి టెస్టులో

థాకర్సే అద్భుత నైపుణ్యం

మద్రాసు, మార్చి 8: నిన్న సాయంత్రం మెమోరియల్ హాల్ వద్ద ప్రారంభమైన టేబుల్ టెన్నిస్ టెస్టు పోటీలలో భారతదేశం 5-1 గేములతో మొదటి టెస్టు గెలుచుకోవటంద్వారా వియత్నామ్‌పై విజయం సాధించింది.

వియత్ నామ్ ఆటగాడు మైవాన్ హో, మూడవ ఆటలో యస్. బి. జోగ్ ను ఓడించి ఆటకేటాయ విజయాన్ని సంపాదించాడు.

వ్యక్తిగత లింగ్ కప్ పద్ధతిలో 9 సింగిల్స్‌లో గెలుపు - ఆడిన ఈ టెస్టు పోటీని చూడటానికి చాలామంది జనంవచ్చారు.

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, ప్రధాన అతిథిగా ఈ టెస్టుపోటీలకు హాజరైనారు. మద్రాస్ శాసనసభ సభాపతి రాట్నా టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షులు అయిన డాక్టర్ యు. కృష్ణారావు, ప్రధాన ప్రతినిధికి, అటగాళ్ళకు స్వాగతం చెప్పారు.

భారతజట్టు గెలుపొందటం జనానికి సంతోషం కలిగించినా, ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో తృతీయ స్థానంలోవచ్చి పెద్ద ఖ్యాతి సంపాదించిన వియత్నామ్, అంత సులభంగా వీగిపోవటం ఆశ్చర్యం కలిగించింది.

ప్రత్యర్థుల ఉన్నతిస్థాయిని చూచి భారత ఆటగాళ్ళు అంతగా భయపడి పోలేదు...

మరీ భారతక్రీడాకారుల అజేయమయిన బిగిలో చక్కగా ఆడి తన రెండు ఆటలు అవలీలగా గెలుచుకున్నాడు.

ఆ మాటకు వస్తే నిన్న సాయంత్రం నడిచిన ఆటలన్నీ థాకర్సే ఆటే పసందుగా ఉందని చెప్పవలసి వుంటుంది. దూసుకొని వాయే డ్రైవులతో అతి భీషణంగా ఇతడుపాగిపోయాడు. ఇతని ధాటి ప్రత్యర్థులను వుక్కిరి బిక్కిరి చేసి వేసింది. వాళ్ళు చూస్తే మళ్ళీ తిక్కువ చేయలేమా కాదు. వాళ్ళలో ఒకరు లీవోడువాంగ్-పాత్రుత్రూ వియత్నామ్ ఛాంపియన్, ఒకటో నెంబరు ఆటగాడు. ఫలితాలు: కె. నాగరాజు, హెచ్. నోవాక్ (21-14, 21-14)ను, యస్. కె. థాకర్సే లీవోడువాంగ్ (21-14 2-18) ను, మైవాన్‌హో, యస్. బి. జోగ్ (21-17, 21-23, 17-21,) ను, థాకర్సే, నాక్ (21-9, 21-17)ను, నాగరాజ్, మైవాన్‌హోలో (14-21, 21-17, 21-16) ను, జోగ్, డువాంగ్ (21-14, 21-16) ను ఓడించారు.

ఫుట్‌బాల్ సమాఖ్య

శిక్షణ శిబిరం

మార్చి 11-న ప్రారంభం

కలకత్తా, మార్చి 7: ఒలింపిక్ టూర్నమెంట్లు తలుకు తొలి రౌండు ఆటలలో ఇండోనీషియాతో ఆడే భారత జట్టుకు, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య ఈ నెల 11 నుంచి శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నది. మార్చి 9 వ ప్రారంభం చాలని మొదట్లో అనుకున్నారు.

లోగడ పేర్కొన్న 28 మంది ఆటగాళ్ళతోపాటు నుతో నలుగురినిగూడా ఈశిక్షణ శిబిరానికి ఆహ్వానించారు. వీరు. అలెగ్జాండర్ (మైసూర్), సదాదాస్ (బొంబాయి), వారికి ఖాన్ (రాజస్థాన్), నారాయణస్వామి (బెంగుళూరు).

విజయవాడలో కుస్తీ పోటీలు

అజిత్ సింగ్‌పై కింగ్‌కాంగ్ గెలుపు

విజయవాడ, మార్చి 7: నిన్న సాయంత్రం జింఖానా క్లబ్ ఆవరణలో జరిగిన కుస్తీ పోటీలలో కింగ్ కాంగ్, అయిదవ రౌండులో ఒక్క పాయింటు పాధించి అజిత్ సింగును ఓడించాడు.

భారత, యూరోపియన్ జట్ల మధ్య నడిచిన పోటీ డ్రా అయింది.

ప్రపంచ ఖ్యాతి నార్జించిన భారతదేశపు,

దారాసింగ్ సోదరుడు ఎస్. ఎస్. రన్‌ధావా, మాయా ఛాంపియన్ సోదాగర్ సింగ్‌లు భారతదేశం తరఫున, బారన్‌వాసి హాగ్స్‌లీ (అమెరికా) జీన్ మర్ఫీ ఆస్ట్రేలియాలు యూరోపియన్ పక్షంలోను పాల్గొన్నారు.

పోటీ ప్రారంభమైన 32 నిమిషాలకు రన్‌ధావా, హాగ్స్‌లీపై ఒక పాయింటు సాధించగా 51 నిమిషాలైన తర్వాత హాగ్స్‌లీ ఒక పాయింటు సంపాదించాడు. పోటీ డ్రా అయింది.

విదర్భ సత్యాగ్రహం

అడవికినిప్పుపోలీసులపైరాళ్ళు

నాగపూర్, మార్చి 5: శ్రీ బ్రజ్‌లాల్ బియానీ నాయకత్వంలో నాగ విదర్భ ఆందోళన సమితి ప్రారంభించిన సత్యాగ్రహంలో నేడు విపరీత పరిణామాలు పొడసూపింది. విధ్వంసకర్యలకు దిగకుండా సత్యాగ్రహం కొనసాగిస్తామని శ్రీ బియానీ తెలిపి ఉండగా అందోళన సమితి తాలూకు స్వచ్ఛంద సేవకులు కొందరు నిన్న మధ్యాహ్నం అడవికి నిప్పుపెట్టారు. ఆటవిశాఖ ఉద్యోగులు దీనిని ఆర్పివేశారు.

గుంపులోని కొందరు, పక్కగ్రామానికి కూడా నిప్పుంటించారు.

తరువాతి కొంతసేపటికి శ్రీ బియానీ ఆదేశానుసారం, గుంపు ఊరేగింపు జరుపుతుంటూ పట్నంలోకి ప్రవేశించారు.

సంయుక్తమహారాష్ట్ర ఏర్పాటును బలపరిచే ఒక స్థానిక మరాఠీ దినపత్రికి కార్యాలయంవద్ద వీరు ప్రదర్శనలు జరిపారు. అక్కడక్కడ రాళ్లుకూడా విసిరారు.

రాళ్లు విసరటంలో కొందరు పోలీసులు, ఆటవీ శాఖ ఉద్యోగులు స్వల్పంగా గాయపడ్డట్లు తెలుస్తున్నది.

కాకినాడలో విద్యార్థుల ఉత్సవాలు

కవి పండిత సత్కారం

కాకినాడ, ఫిబ్రవరి 24: జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 18 నుంచి 20 వ తేదీ దాకా సాంస్కృతిక, వైజ్ఞానిక, క్రీడోత్సవాలు జరిపారు. జిల్లా మున్సిఫ్ శ్రీ ఎమ్. రామమూర్తి రావు ఉత్సవాలను ప్రారంభించారు.

'విమర్శ కాగితపు' దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు 'పన్నాయతిక్కవల కవితా రీతులు'ను గురించీ, శ్రీ సేనమాతల శ్రీకృష్ణమూర్తి 'రామాయణ పాత్రలు'ను గురించీ, శ్రీ మోచర్ల రామకృష్ణ 'కాళిదాసుని కళాసృష్టి' గురించి ఉపన్యసించారు.

పాఠశాల విద్యార్థులు "బంగారు సంకెళ్లు", "కడీ నుల్లన్న," "పిట్ట పాట" అనే సాంఘిక నాటికలూ, "శకుంతల వస్త్ర," (పౌరాణికము) "పూజారి" (హిందీ) "ఉమా పరిణయము" (సంస్కృతము) నాటకాలూ ప్రదర్శించారు. శ్రీ వై. రాధాకృష్ణ శర్మగారు 'రామదాసు' ఏకపాత్రాభినయం చేశారు. 20 వ తేదీన కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. గోపాలరావు అధ్యక్షతన వెల్లూరు మండల ప్రముఖ కవులు శ్రీ దిపాల పిచ్చయ్య శాస్త్రి, శ్రీ మోచర్ల రామకృష్ణ కవిగారు కవి సమ్మేళనం జరిగింది. విద్యార్థి వాయకుడు యస్. శ్రీరాములు విద్యార్థుల తరఫున కవిపండితులిద్దరికీ పవిత్రపత్రాలనూ, చందన, తాంబూల, నూతనవస్త్రాలనూ సమర్పించారు. ఈ జంట కవులు చేస్తున్న సాహిత్య సేవకు జోహారులర్పించారు. కవులు సన్మానానికి కృతజ్ఞతచెప్పి, విద్యార్థులను ఆశీర్వదించారు. సభ్యులు విద్యార్థులు చేసిన కవిపూజను శ్లాఘించారు. పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు ఉత్తమపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. కొండరామయ్య బహుమతులను పంచిపెట్టారు. నాటికల ప్రదర్శన లో 'బంగారు సంకెళ్లు' ఉత్తమంగానూ, అంగుళూరి రామప్రతిభారి జి. వి. సుబ్బారావు ఉత్తమ నటుడుగాను నిర్ణయించారు, ఫలితాలు 'రాసలీల'ను ప్రదర్శించారు. (స్వ. వి.)

రోడ్డు ప్రమాదాల్లో 9 వేల మంది మృతి

పారిస్, మార్చి 5: ఫ్రాన్సులో నేడు రోడ్డు ప్రమాదాలలో 8464 మంది అంటే గంటకు ఒకడి చొప్పున నవిళ యారని ప్రెంచి అధికారులు ఇవాళ వెల్లడించారు.

177830 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలకు అగస్టు నెల ప్రసిద్ధి. ఇవి రోజూ సాయంత్రం 4-8 గంటల మధ్య జరుగుతాయట.

క్రిమికీటకాలను చేరనివ్వని వార్నిషులు

చిత్తరంజన్ పరిశోధన కేంద్రం కృషి

4 గంటలలో 2700 మైళ్లు పయాణం

బొంబాయి, మార్చి 7: ఎర్ ఇండియా ఇంటర్నేషనల్ కొన్ని కొత్త జెట్ విమానాలు ఇవ్వాళ్ళ కైరోనుంచి ఇక్కడికి, 2700 మైళ్ళదూరం, 4 గంటల 14 నిమిషాలలో ప్రయాణించి, వేగంలో కొత్త రికార్డు నెలకొల్పింది.

ఇంతకుముందు ఇటువంటి విమానం ఇంగ్లాండ్‌లో లండన్‌నుంచి ఇక్కడికి, 5 వేలమైళ్లు, 8 గం. 5 ని.లలో వచ్చింది.

ఇవ్వాళ్ళ కొత్తరికార్డు స్థాపించిన విమానాన్ని నడిపిన కెప్టెన్ కె. ఎం. తూఛెన్ ఈ విమానం కైరో బొంబాయిల మధ్య ఆకాశంలో 34 వేల అడుగుల ఎత్తున ఎగురుతూ, గంటకు 691 మైళ్ళ వేగాన ప్రయాణించిందని చెప్పారు.

న్యూఢిల్లీ మార్చి 6: క్రిమికీటకాలను నెరకుండా చేసే కొత్తరకం వార్నిషులను చిత్తరంజన్ రైల్వే పరిశోధన ఉప కేంద్రంలో కనిపెట్టారు. చీమలు దోమలు, నల్లులు ఈగలు బొద్దింకలు, చిమ్మటలు వగైరా చేరకుండా ఈ వార్నిషును ఇళ్లలో కూడా వాడుకోవచ్చని అధికారి రీత్యా నల్లడింగారు వంట గదులలోను హోటళ్లలోను విక్రయించి పగులలోను పైపూతగా ఈవార్నిషును గోడలకువాటికపనులకు వచ్చు పుస్తకాలకు రెండు చేయడానికి ఉపయోగించే వస్త్రానికి, కాగితాలకుకూడా దీన్ని వాడవచ్చు నట రైలు పెట్టెలలో వలలులేకుండా చేయడానికి ఈ వార్నిషులు బాగా ఉపయోగపడుతాయి. పరిసారి వార్నిషు రేటే దానిప్రభావం 8 నెలలదాకా ఉంటుంది.

కృష్ణాజిల్లా పాటు నాటికల గోష్ఠి

ఆరుగొలను పాఠశాలకు ప్రథమ బహుమతులు

హనుమాన్ జంక్షన్, మార్చి 5: కృష్ణాజిల్లా ప్రజాశిక్షా శాఖవారు పాటు నాటికగోష్ఠి బందరులో 13, 14 తేదీలలో నిర్వహించారు. పీరవల్లి బాకులోని ఆరుగొలను గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'గ్రామ సేవకుడు' అనునాటిక ప్రథమబహుమతి పొందినది.

ఈ పోటీలో ప్రభుత్వకళాశాల (బెజవాడ) అక్కనేని నాగేశ్వరరావు కళాశాల (పడమాడ) జాతీయకళాశాల (మచిలీపట్నం) కూడా పాల్గొన్నవి. ప్రథమబహుమతి ఆరుగొలను జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వారు మంటివారు సంపాదించుకున్నారు.

గ్రామసేవకుడు నాటికలో గ్రామసేవకుని పాత్ర అధినయించిన శ్రీ వందూరి సుబ్బారావుగారి కుమారుడు చి॥ జీవి (ప్రభాకరుడు) బందరు పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ యస్. వి. గోపాలరావు ఒక వెండికప్పును బహూకరించి ఆ బాలుని నటనా కౌశల్యతను కొనియాడారు. అదేబృందంలో నటించిన చిరంజీవి సత్యనారాయణ ఉత్తమ పాటకురాలు నిర్ణయించబడిన బహుమతిని సంపాదించుకున్నాడు. నాటికలో పాల్గొన్న నటీనటులందరు పదమూడు సంవత్సరములు వయస్సు వాటనివారు.

విజయం సాధించి తిరిగివచ్చిన నాట్యసంఘంవారిని గ్రామ పంచాయితీవారు, గ్రామస్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఊరేగించి వారిని సన్మానించేందుకు ఒక బహిరంగసభ జరిపారు. పీరవల్లి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకటరామబ్రహ్మం అధ్యక్షతన జరిగింది. బి. డి. డి. శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యల్. నారాయణమూర్తి గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ మూల్పూరి రామయ్య, పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు, డాక్టరు శ్రీ వందూరి వెంకటేశ్వరరావు, పాంఘిక విద్యానిర్వాహకులు శ్రీ కట్టా సాంబయ్య, ఉపన్యసించారు. నాటికా రచయిత, నిర్వాహకులు అయిన శ్రీ వందూరి సుబ్బారావు వందనములతో సభ ముగిసినది.

ప్రకాశిక ప్రచారం పోటీలు

గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపకం

ఏలూరు, ఫిబ్రవరి 24: పందవర్ష ప్రణాళిక ప్రచారోద్దేశంగల నాటకములు, పాటల పోటీలలో గెలుపొందిన ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టే నిమిత్తం కళాక్షేత్రం పాలలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు జిల్లాకలెక్టర్ శ్రీ టి. ఎల్. సుఖరామ్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య బహుమతులు యిచ్చారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. ఆదివారాయణరెడ్డి మంత్రికి స్వాగతమిచ్చారు.

నాటికల పోటీలో పాలకొల్లు ఎం. ఎం. కే. మ్యూనిసిపల్ హయ్యర్ సెకండరీ పాఠశాలవారికి ప్రథమ బహుమానం లభించింది. పాఠశాల విద్యార్థులు బహుమతి పొందిన నాటికలలోని భాగం ప్రదర్శించారు. ఆ పాఠశాలకు చెందిన వారెయైన వరదా రామబ్రహ్మం, చింతిలపూడి సూర్యప్రకాశరావు అడపా వెంకటేశ్వరరావులు బుర్రకథ వినిపించారు, అడపా వెంకటేశ్వరరావుకు ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

సాయంకాలం పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసు కార్యాలయాలలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విజయసారథి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రస్తుత పరిస్థితులను గురించి ఉపన్యసించారు. పట్టణంలోని వివిధ మండల కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసు శిబిరాలు, జాతీయ కార్మిక సంఘాలవారు ముఖ్యమంత్రిని సత్కరించారు.

శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తూ తిమ్మపాలెం గురుతిరబ్బాయిల నిర్వహణకు మూడున్నరకోట్ల ఆంధ్రుల ఆశీర్వాదశక్తి, సమాకోర శక్తి అర్థిస్తున్నామని అన్నారు. మంత్రిమండలిలో త్యాగధనులు అనుభవజ్ఞులు, అనేకబాధ్యతా శీలురులో నిర్వహించిన శ్రీ అల్లూరి పట్టాభిరామరాజుగారివారి సహాయం, సలహా, సంప్రతింపులతో తాము గురుతిరబ్బాయిల నిర్వహింపగలమని ఆశిస్తున్నామని చెప్పారు. (స్వ. వి.)

రెడ్‌క్రాస్ పనుపున సర్జన్లు, నర్సులు

జనీవా, మార్చి 5: అగాదీర్ భూకంప బాధితులకు సహాయంగా జాతీయ రెడ్ క్రాస్, రెడ్ క్రెసెంట్ సంఘాలు ఒక డజను కలిపి, పదిమంది శస్త్రవైద్యులను, 30 మంది ఆప్త్రి సేవికలను పంపించాయి.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7,
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

గురువారం, మార్చి 10

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-15 విజయవాడనుండి 7-45 సంగీతశిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 11 మాధ్యమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1 శ్రీ సంసారీ (ఉర్దూ) 1-30 సుగమ సంగీతం 2 శాస్త్రీయ సంగీతం 2-10 ఉ. వా. 2.20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం. వా. 6 15 మరాఠీ శ్రోతలకు 7-15 భజన్ 7-30 అంతర్జాతీయ వ్యవహారాలు (సమీక్ష) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 ఢిల్లీనుంచి రిలే 8 40 వి రామ సంగీతము 8-45 ఆంగ్లమున కార్యక్రమం 9-15 ఉ. వా. 9.30 అఖిల భారత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.
(60.86 మీటర్లు)

మ॥ 11 ఎ వలె 12-30 ఎ వలె 1 ఆర్. వ్యామసాధన 1-30 ఎ వలె 2-10 శాస్త్రీయసంగీత 2-20 ఆర్. వ్యామసాధన 2-50 వాతావరణ సూచన.
(60-14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 పి. విఠల్: లలిత సంగీత 9-30 ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతం 6-40 భక్తి రంజని: త్యాగరాజ కీర్తనలు 7-15 వి. పిద్దన్న నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 11 మాధ్యమిక పాఠశాలవిద్యార్థులకు 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1 అల్లం రాజు పోతేశ్వరరావు 1-30 లలిత సంగీతం 2 వాతావరణ సూచన.

సా॥ 6 సాయిక ప్రకటనలు 6-5 ప్రాం వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8.30 (ఢిల్లీనుంచి రిలే 8-40 వి. పిద్దన్న: నాదస్వరం 9-15 అల్లంరాజు పోతేశ్వరరావు 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం 10 30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7 తుదిప్పాడల గళి 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 భ. వా. 7.30 టి. ఎస్. సరస్వతి 8 మధురగీతం

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1 మహిళా మండలి 1.30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. రూపజ్యం: నాదస్వరం 6-05 ప్రాంతీయ గానం 6-15 గ్రామస్థులకు (తమిళం) తి. వా, 7-10 ప్రసంగం (తమిళము) 7-40 వాద్య సంగీతం 7-45 రాగం తానం, పల్లవి 8 30 ఢిల్లీ నుంచి రిలే 8-40 వాద్యసంగీతం 8.45 సంగీతకూట 9 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్. వయొలిన్ 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (తమిళము) 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.
(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ఎ వలె 1-00 కదంబం 1-10 గానమంజరి 2-00 మధురగీతం 4-10 ఎ వలె.
(211.3. 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 సంగీతం 7-15 వేణువు 7-45 ఎ వలె 8-30 శ్రోతలు కోరినపాటలు 9-15 ఆంగ్లమున కార్యక్రమం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు పోర్టుట్రస్టీల మండలి

మద్రాసు, మార్చి 5: శ్రీ బి. వాగిరెడ్డి, బి. జి. ఎస్. వి. ప్రసాద్‌లను ఆంధ్ర వాణిజ్యసంఘాలవారు మద్రాసు పోర్టు ట్రస్టు సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరు 1960 ఏప్రిల్ నుండి రెండు సంవత్సరాలు సభ్యులుగా వుంటారు.

వ్యాధి చికిత్సకంటె నిరోధం ముఖ్యం

సి. ఆర్. నాయుడు సూచన:

వైద్యకళాశాల వార్షికోత్సవం

గుంటూరు, మార్చి 4: గుంటూరు వైద్యకళాశాల 14-వ వార్షిక ఆటల పోటీలు గత 26-వ తేదీ సాయంకాలం సాయంత్ర రిజర్వుపోలీసు మైదానంలో అత్యుత్సాహంతో జరిగినవి. విద్యార్థి విద్యార్థినులు, అధ్యాపకులు, ప్రేక్షకులుకూడ యీ పోటీలలో పాల్గొన్నారు.

ఆటల పోటీల అనంతరం జరిగిన సభకు ఆంధ్రప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టరు శ్రీ సి. ఆర్. నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీమతిపిన్నమనేని పీతాదేవి బహుమతులు పంచిపెట్టారు.

వైద్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. జగన్నాథరెడ్డి ప్రాగతివివరములు పలుకుతూ, వ్యాధికి చికిత్స చేయటం, వ్యాధిరాకుండా చేయటం ఈ రెండు విధానాలు సమన్వయం కావాల్సిన అవసరం ఎంతైనా కలదని తాత్కాలికమైన అవసరాన్ని గురించే ఈనాటి సభకు ఆరోగ్యశాఖ అధికారిని యీక్కడకు ఆహ్వానించామన్నారు.

శ్రీ సి. ఆర్. నాయుడు ప్రసంగిస్తూ, కొందరు విద్యార్థులు ఎప్పుడూ చదువుధ్యానంలో ఉంటుంటారని ఆటలు చాలఅవసరమని, అది శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడి, మానవుని ఆరోగ్యాన్ని కాపాడుతాయని చెప్పారు. ప్రజలు జబ్బు పడినతరువాత చికిత్స చేయటంకన్నా, వారికి జబ్బురాకుండా చేసే ప్రయత్నమే చాల ప్రధానమన్నారు. 100-కి 88 మంది ప్రజలు నివసించే గ్రామాదులలో చికిత్సకు కావాల్సిన సౌలుపులు సరఫరా చేయటం కష్టసాధ్యమని, వికేంద్రీకృతమైన ప్రజాస్వామ్య పరిపాలనాపద్ధతికి భారతదేశం కట్టుబడినా మంలంగా గ్రామాలు ఇకముందు అత్యంత ప్రాముఖ్యం పొందగలవని, అందువల్ల గ్రామారోగ్యం కాపాడవలసిన ధర్మం వైద్యులందరిమీద కలదని సూచించారు.

వ్యాధుల నిరోధం, నివారణ మేమనకు శరణోపాయమన్నారు. వైద్యులందరు ఈనాడు చికిత్సల్ని వ్యాధి రాకుండా చూసేవిధంగా దృష్టి సారించి, ప్రజలలో ప్రబోధంచేయాలని తప్పనిసరి అయినప్పుడు ఇచికిత్సావిధానం తప్పనే తప్పదని అన్నారు. వైద్య విద్యాలయాలలోని పట్టభద్రులు పైన, పట్టభద్రులు కానున్న విద్యార్థులపైన గురుతరబాధ్యత పడిందని చెప్పారు. ఈ బాధ్యతలను నిర్వర్తించేందుకు వేడు విధి దక్కనినితీర్థిగా పొందుతున్నారని, ఈ తీర్థిగు కలిసికట్టుగా పనిచేసి తమకిక్కిన ఇన్నిటిని సంఘటితపరచి కార్యసాధకులు కావటానికి తోడ్పడగలదని వివరించారు.

బాలుని మరణం: పోలీసుకు కఠినశిక్ష

తప్పుడు సాక్ష్యమిచ్చిన ఇద్దరి ప్రాసిక్యూషన్

చిత్తూరు, మార్చి 1: నిందితుడు ఆగస్టు 20 తేదీన తాలూకా కచేరీ గేట

సహకార విధానంద్వారానే విప్లవాత్మకమైన మార్పులు

ప్రణాళికలమంత్రి వివరణ: దొడ్డిపట్లలో సహకార శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం

నరసాపురం, మార్చి 6: సమాజంలో విప్లవాత్మకమైనమార్పులు సహకార విధానం ద్వారానే సాధ్యంకాగలవనీ, ప్రతి గ్రామంలోను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించవలసిన బాధ్యత పంచాయతీల మీదనే ఉన్నదనీ రాష్ట్ర సహకార శాఖల మంత్రి శ్రీ పిచ్చల రంగారెడ్డి ఇటీవల దొడ్డిపట్ల గ్రామంలో ప్రథమ సహకార శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరుపుచూ చెప్పారు.

ప్రజాక్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కల్లూరి బసవరాజు కొండా ప్రతిష్ఠాపన చేశారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు అధ్యక్షతన సభ జరిగింది.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ చేగొండి హరిబాబు, ప్రముఖులు రంగారెడ్డి బసవరాజులకు సన్మానపత్రం సమర్పించారు. 98 మండల కాంగ్రెసుసంఘాల ప్రతినిధులు శిబిరంలో శిక్షణ పొందటానికివచ్చారు. శిబిరకార్యవాహులతోప్పడుతున్న శ్రీయుతులు అడ్డంకుల సత్యనారాయణమూర్తి, చేగొండి సూర్యనారాయణమూర్తి, కురిచేటి కృష్ణమూర్తి, అనంట పెదగోపాలం గారలు శ్రీహరిబాబు కృషిజ్ఞతి తెలియజేశారు.

పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ చెగొండి సత్యనారాయణ మంత్రికి ప్రధాన కార్యదర్శికి స్వాగత పత్రము సమర్పించారు.

శ్రీ బసవరాజు మాట్లాడుతూ యిలా అన్నారు:

"నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్ని అనుసరించి ఏకాకారక్షేత్రాలపై శిక్షణ యివ్వేందుకు ప్రారంభించిన ఈ కేంద్రము విలువైన ఫలితములు యివ్వగలదని నా విశ్వాసము. ఈ శిక్షణా కార్యక్రమము కాంగ్రెసు నూతన చరిత్రకు నాంది. మన ఆర్థికసంపద వృద్ధి చేసికొనటకు ఏ విధంగా కృషి చేయాలో మా అందరికి తెలుపుమనవలసిందిగా తిరతరాలనుండి పస్తున్న పేదరికం ప్రభుత్వ కృషివల్ల పోగొట్టు. ఈనాటి పరిణామాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ స్వావలంబనైన కృషి చేయాలి. ప్రతి జిల్లాలోను మనవలే పేదరికం పారద్రోలటకు పెంచుప ప్రయత్నాలు చేస్తున్నారు. వారు ఏ మార్గాలను అవలంబిస్తున్నారో మనం గమనించాలి. పూర్వం ఆచరించిన పద్ధతులు అప్పటికాలానికి అనుకూలంగా ఉండేవి. అవుపరమైన వాటినిపాటించి కొంతవరకు అభివృద్ధికి రాగలిగాము. ఇక ముందు నూతనాధ్యాయము ప్రారంభింపబడాలి. శాస్త్రాలద్వారా, యంత్రాల ద్వారా పురోగమించాలి. శాస్త్రము విప్లవాత్మకమైన విజ్ఞానాన్ని ఇస్తున్నప్పుడు పూర్వపు ఆచారాలనే అంటిపెట్టుకొని ఉండటం కేవలం అవివేకమనే చెప్పాలి. మనకు కావలసినది మనం నిర్ణయించుకొని దానిని నిర్మాణాత్మకంగా సాధించుకొంటే మనముందు తరంవారికి చిరస్మరణీయులవుతాము. మన పూర్వులు తెచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నాము. మనం చేస్తున్న కృషి ముందు తరాలవారికి ఉపకరించాలి."

శ్రీ రంగారెడ్డి ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "ఇచ్చట ఈ శిబిరం ప్రారంభించటం చాలా సంతోషించవలసిన విషయం. నాగపూర్ తీర్మానాల తరువాత జరిగిన తరువాత సహకార పద్ధతి శిక్షణలో రూపొందించాలనీ, ఆ ఉద్యమానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిశ్చయింపబడింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విషయాల్లో సహకార శిక్షణ యివ్వటం ప్రారంభింపబడింది. సహకారశిక్షణ యిప్పటి పరిస్థితుల్లో ప్రారంభించటం ఎంతకు అనే ప్రశ్న మీకు రావచ్చును. దేశంలో, అజ్ఞానం, అనారోగ్యం, పేదరికం ఎప్పటికైనా పరిశీలించాలంటే సమాజంలో సహకారం అవసరం. విప్లవాత్మకమైన మార్పులు సహకారంద్వారా రాగలవని చెప్పటంలో ఏమీ అతిశయోక్తి లేదు.

ప్రతిగ్రామానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు పెర్చే బాధ్యత పంచాయతీలమీద ఉన్నది. పంచాయతీలకు కావలసిన ధనం ప్రభుత్వం అనేక మార్గాలద్వారా యిస్తోంది. ప్రభుత్వం యిచ్చే సహాయంతో సేంద్రియ పంచాయతీలు ప్రతిఒక్కరి సహకారం పొంది గ్రామాభివృద్ధికి కృషిచేయాలి. దీనివల్ల త్వరలో అభివృద్ధిని సాధించవచ్చు. వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పరిశ్రమలో సేంద్రియ పరిశ్రమ లోకూడ అవకాశం ఉండాలి. ప్రతి గ్రామంలోను ఒక వృత్తి ఉన్నటయితే వారి వందరిని ఏకముచేసి, సహకారపద్ధతి ప్రవేశపెడితే గ్రామాభ్యుదయం సాధ్యమవుతుంది."

"సహకార శిక్షణ-పాఠాదిన తరువాత క్రమపద్ధతులలో కార్యక్రమాలను అచరణలోనికి పెట్టుకోవాలి. సహకారానికి ప్రతికూలంటే ఆప్రతిష్ఠ రావటం మాత్రం ఖాయం. శిక్షణ శిబిరాలలో శిక్షణ పొందినవారు తిరుగుమ ప్రాంతాలలో అవసరమైన రీతిగా సహకార సంస్థలు నెలకొల్పవలసి వుంటుంది. సహకార శాఖవారు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఏ కార్యక్రమంలో సైనా విశ్వాసం వుంటే దేనిని ముందుకు వెళ్లి లేము. శిక్షణలోన్న ప్రతివారూ కూడ ఈ శిక్షణ పొందవలసిందని కోరుతున్నాను."

శ్రీయుతులు యార్లగడ్డ లక్ష్మీనరసింహరావు, పరకాల శేషావతారం రంగారావు సహకార ఉద్యమం సమీక్ష వగైరా సాయం గురించి మాట్లాడగా శ్రీ హరిబాబు వందన సమర్పణ జేశారు. శ్రీయుతులు మేళం మూలా నాయుడు, పి. రాంచంద్రారెడ్డి, కె. గాయత్రీదేవి గారు పూర్ణ సూర్య కాంతమ్మ, జి. రాధాదేవి.



కనూరి శ్రీ పవార్ ఇటీవల కావలివచ్చినప్పుడు స్థానిక పంచాయతీ సభ్యులు వారికి ఘనమైనస్వాగతం ఇచ్చారు.



శ్రీ కే. వి. సుబ్రహ్మణ్యం

తిరుపతి మున్సిపల్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పటవల రాష్ట్రపతి బహుమతి పొందిన జాతీయ పతకం (ఉత్తమ ఉపాధ్యాయుడు) పొందారు.

శ్రీ దబ్బీరు అనంత జగన్నాథరావు

శ్రీకాకుళంజిల్లా సరసన్న పేట తాలూకా జలుమూరు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. వీరుకూడా ఈ ఏడాదికి రాష్ట్రపతి బహుమతి పొందారు.

అడవులలో కాఫీ, ద్రాక్ష, అనాసతోటల పెంపకం

శాసనసభలో మంత్రి వెల్లడి

అడవుల విస్తీర్ణం మొత్తం భూమిలో మూడోవంతుకు పెంచాలని సంకల్పం

హైదరాబాద్, మార్చి 7: రాష్ట్రంలోని అడవుల్లో కాఫీ, ద్రాక్ష, అనాసలాంటి ఆదాయం లభించే మొక్కలను పెంచుతున్నారని, 23,400 లయకరాలలో ఆలర్లు సంపాదించే జీడిమొక్కలను నేసినట్టు అడవులశాఖమంత్రి శ్రీ మల్లి పూడి పళ్ళంరాజు చెప్పారు, వంటచెరకుగా ఉపయోగించే యూకలిప్టస్‌ను ఎక్కువగా పెంచదలచినట్లు కూడా మంత్రి తెలియజేశారు.

మూడు కోట్ల రూపాయల ఖర్చుతో విజయవాడ, రామరాజధాని హైదరాబాద్‌లకు కలిపి ఒక పాల సరఫరా పథకము విద్యుత్శక్తి సంక్షేమ నిధి వారి ఆధ్వర్యంలో వుందని, ప్రయోగాత్మక పథకము హైదరాబాద్ విజయవాడలలో అమలుజరుగుతోందని కూడా మంత్రి వెల్లడించారు.

1960-61 సంవత్సరం తొలాకు అడవులు, పశుసంపద, పశుగణాభివృద్ధి శాఖ, అడవులపై పెట్టబడి వ్యయాలకు సంబంధించి రు. 31,88,700లకు పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి ఇంకా ఇలా చెప్పారు.

"మొత్తము విస్తీర్ణంలో అడవులు విస్తీర్ణము 33⅓% వుండాలనే భారత ప్రభుత్వ విధానమును ప్రభుత్వం అనుసరపడలచారు. ప్రస్తుతము రాష్ట్రంలో 28% భూమి అడవుల క్రింద వుంది. ఆంధ్ర ప్రాంతంలో రిజర్వు అడవులకు విలువవున్న బోడికొండల మీద అడవిని పెంచటకు ప్రత్యేకముగా ఒక విభాగమును ఏర్పాటు చేశారు. 10లక్షల 50 వేల ఖర్చుతో హైదరాబాద్ లో జంతు ప్రదర్శనశాలను ఆధునిక పద్ధతులలో ఏర్పాటు చేస్తున్నారు.

పండుల పెంపకములో ఈ రాష్ట్రము దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ముందంజగా వుంది. యార్కుషైరు జాతిపందులను రైతులు ఆసక్తితో పెంచుతున్నారు.

ఈ జాతి చాలా వ్యాప్తిలోకి వస్తోంది.

వచ్చే ఏడాది పశువైద్య శాలలు, కీలక గ్రామాలు, గొర్రెలు, కోళ్ల పెంపకము కేంద్రాలకు సంబంధించిన పథకాలు అనేకం అమలు జరుగుతాయి పశుపోషణ కేంద్రాల పునర్నిర్మాణము, పాడుపు వ్యాధి నిర్మూలన పథకము వ్యాధి కూడా జరగుతుంది.

అంతర్జాతీయ ఖ్యాతిని గణించిన ఒంగోలు జాతి పశువుల అభివృద్ధి, పిక్కయ పొగ్యాలనిమిత్తముఖం గోలులో ఆ జాతి పశుసమూహసంఘమునకు దానిని ఏర్పాటు చేశారు. హైదరాబాదులోని వెటర్నరీ బయాలాజికల్ సంస్థను రాష్ట్రం అంతకు ఉపయోగపడేటట్టు అభివృద్ధి చేయవలసిందని అన్నారు.

అంతర్జాతీయ ఖ్యాతిని గణించిన ఒంగోలు జాతి పశువుల అభివృద్ధి, పిక్కయ పొగ్యాలనిమిత్తముఖం గోలులో ఆ జాతి పశుసమూహసంఘమునకు దానిని ఏర్పాటు చేశారు. హైదరాబాదులోని వెటర్నరీ బయాలాజికల్ సంస్థను రాష్ట్రం అంతకు ఉపయోగపడేటట్టు అభివృద్ధి చేయవలసిందని అన్నారు.

పశువైద్యశాఖ, పశుగణాభివృద్ధి శాఖ, అడవులపై పెట్టబడి వ్యయాలకు సంబంధించి రు. 31,88,700లకు పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి ఇంకా ఇలా చెప్పారు.

"మొత్తము విస్తీర్ణంలో అడవుల విస్తీర్ణము 33⅓% వుండాలనే భారత ప్రభుత్వ విధానమును ప్రభుత్వం అనుసరపడలచారు. ప్రస్తుతము రాష్ట్రంలో 28% భూమి అడవుల క్రింద వుంది. ఆంధ్ర ప్రాంతంలో రిజర్వు అడవులకు విలువవున్న బోడికొండల మీద అడవిని పెంచటకు ప్రత్యేకముగా ఒక విభాగమును ఏర్పాటు చేశారు. 10లక్షల 50 వేల ఖర్చుతో హైదరాబాద్ లో జంతు ప్రదర్శనశాలను ఆధునిక పద్ధతులలో ఏర్పాటు చేస్తున్నారు.

పండుల పెంపకములో ఈ రాష్ట్రము దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ముందంజగా వుంది. యార్కుషైరు జాతిపందులను రైతులు ఆసక్తితో పెంచుతున్నారు.

ఈ జాతి చాలా వ్యాప్తిలోకి వస్తోంది.

వచ్చే ఏడాది పశువైద్య శాలలు, కీలక గ్రామాలు, గొర్రెలు, కోళ్ల పెంపకము కేంద్రాలకు సంబంధించిన పథకాలు అనేకం అమలు జరుగుతాయి పశుపోషణ కేంద్రాల పునర్నిర్మాణము, పాడుపు వ్యాధి నిర్మూలన పథకము వ్యాధి కూడా జరగుతుంది.

ఏలేశ్వరపాడు పరిశీలనమూర్తి, సామంతపూడి సుబ్బరాజు. నల్లా పాపారావు స్వామిగారలు మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. (స్వ. వి.)

దేశభక్తుడు శ్రీ హరి సర్వోత్తమరావు

శ్రీ ఎన్. జి. రంగా సంతాపం

విజయవాడ, మార్చి 4: "ప్రముఖ దేశభక్తుడు, ఆంధ్రనాయకుడు అయిన శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు మరణానికి ఎంతో విచారిస్తున్నాను అర్థశతాబ్దానికి పైగా వివిధ రంగాలలో ఆయన ప్రజాసేవ చేశారు" అని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా చెప్పారు.

"జాతీయోద్యమం తొలి రోజులలో కారాగారవాస శిక్ష అనుభవించిన ఒకరు కొద్ది మందలో శ్రీ హరిసర్వోత్తమరావు ఒకరు. గత 20 సంవత్సరాలుగా తిరుగులాన్ని, వయోజనవిద్యకు, గ్రామీణ గ్రంథాలయోద్యమానికి ఎనలేని సేవ చేసారు. ఆయన తెలుగులో వ్రాసిన అబ్రహామ్ లింకన్ చరిత్ర. ఆంధ్రులలో ఒకానొక సమర్థులైన విజ్ఞాన సాహిత్యవేత్తలలో ఒకరు. ఆయనతో సమానమైన విజ్ఞానవేత్తలు కాకపోయినా, జాతీయ సేవలో నైతిక స్థాయి లేక పోయి వాచాలు మంది మంత్రిపదవులను అలంకరిస్తున్నారు. శ్రీ సర్వోత్తమరావు నూటికి నిరాశక తావు ఇవ్వక మరణించేవరకు దేశసేవ చేశారు" అని కూడా శ్రీ రంగా అన్నారు. స్వ. వి.

శ్రీ జి. వి. పున్నయ్య జోహార్లు

గుంటూరు, మార్చి 4: శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆంధ్ర నాయకులలో ప్రముఖులే, ఇంతి గొప్ప వ్యక్తి అలనాపాలనాలేక దారిద్ర్యంతో సతమతమవుతూ మరణించడం విధి వైపరీత్యమని ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్య విచారం వెల్లడించారు.

స్వాతంత్ర్యోద్యమంలోను, రాష్ట్రోద్యమంలోను ఇతర రంగాలలోను శ్రీ హరిసర్వోత్తమరావు చేసిన కృషికి ఆయన జోహార్లర్పించారు.

సిమెంట్, వస్త్ర పరిశ్రమ వేతనాలు

కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు హర్షం

అహమ్మదాబాద్, మార్చి 6: సిమెంట్, వస్త్ర పరిశ్రమల వేతనాల విషయంలో వేతన సంఘ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినందుకు భారతజాతీయ కార్మిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాసవదా కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

కేంద్రప్రభుత్వం వ్యయాల్ల ద్వితీయ ప్రణాళికలో నిర్దేశించబడిన కార్మిక విధానం అమలు జరిగి తీరుతుందనే నమ్మకం కార్మికులకు కలుగుతోంది అంతేగాకుండా త్రైపాక్షిక సంప్రదిపులు, మధ్యవర్తి పరిష్కారం ప్రయోజనకరమన్న విశ్వాసం కూడా కార్మికులలో బలపడుతుంది.

ఈ రెండు పరిశ్రమలలోను యాజమానులు వేతన సంఘ సిఫార్సులను అమలు జరిపివేసారని, చిన కొలం దేశంలో పారిశ్రామిక శాంతి ఏర్పడటానికి తోడ్పడెదరని ఆశిస్తున్నాను. పారిశ్రామిక శాంతి అనేది లేకపోతే దేశాభ్యుదయముగానిపంచవర్ష ప్రణాళిక అమలు గాని సాధ్యంకాదు కాగా కార్మికులకు వేతనాలు హెచ్చించటం ఈ రెండు పరిశ్రమలలోను ఉత్పత్తి పెరగడానికి ప్రోత్సాహకరంగా ఉండగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ వాసవదా అన్నారు.

భారతజాతీయ కార్మిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం వారికి కొయంబత్తూరులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ వేతన సంఘ సిఫార్సులను అమలు జరిపినట్లే అన్ని పరిశ్రమలవారు వేతనాన్ని కార్మికులకు చెల్లించేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. పరిశ్రమ నిర్వహకుల సహకారం కూడా పెంపొందించగలదని అన్నారు.

చిన్నరకం పరిశ్రమలకు పెట్టుబడులుచేకూర్చేబాధ్యత

స్టేట్ బ్యాంకుకు నిత్యకృత్యమైందని చైర్మన్ భటాచార్య వివరణ

బొంబాయి, మార్చి 4: చిన్నరకం పరిశ్రమలకు పెట్టుబడి సమకూర్చటం స్టేట్ బ్యాంకు నిత్య వ్యవహారంలో భాగమై పోయిందని ఈ బ్యాంకు చైర్మన్ శ్రీ పి. సి. భట్టాచార్య అన్నారు.

బ్యాంకు వాటాదార్ల అయిదవ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ శ్రీ భట్టాచార్య ఇంకా ఇట్లాఅన్నారు బ్యాంకు బ్రాంచిలన్నీ చిన్నరకం పరిశ్రమలకు పెట్టుబడులు సమకూరుస్తున్నాయి. 1957 లో 237 లక్షలు సమకూర్చగా, 1959 చివరకు సమకూర్చిన మొత్తం 46గ లక్షలు అయింది. గత సంవత్సరంలో కొత్తశాఖల సంఖ్య 693 నుంచి 1496 కు పెరిగింది.

గత డిసెంబరు నెల ముగిసేదాకా ఏర్పాటయిన 859 బ్రాంచీలలో 66 పదివేలకంటే పు జనాభాగల పట్నాలలోను ఏర్పాడ్డాయి. 10 నుంచి 25 వేలవరకూ జనాభాగల ప్రదేశాలలో 182 నుంచి 50 వేలవరకూ జనాభా గలచోట్ల 86 బ్రాంచీలు పెట్టబడినాయి. అంటే కొత్త బ్రాంచీలు ఎక్కువగా పల్లె ప్రాంతాలలోనూ, పట్టణ బస్తీ కాకుండా వుండేటట్టు వంటచోటా పెట్టబడ్డాయన్న మాట. ఈ 859 కొత్త బ్రాంచీలలో గత డిసెంబరు 31 నాటికగల డిపాజిట్ల మొత్తం 28 29 కోట్లు అడ్వాన్సుల మొత్తం 11. 96 కోట్లు.

అమెరికా పి. ఎల్. 480 నిధుల బాబుతు స్టేటుబ్యాంకులో డిపాజిటు చేసిన రోఖం 1959 లో 800 కోట్లు అయింది. అంటే క్రిందటేడాదికంటే 50 కోట్లు హెచ్చిందన్న మాట. దినిమీద బ్యాంకు ఆర్జించిన నికర లాభం కోటిరూపాయలు. ఈలాభాన్ని బ్యాంకు నిధులకు జమకట్టాము.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు కొత్తనిధులు

బొంబాయి, మార్చి 4: భారత పారిశ్రామిక పెట్టుబడి పరపతి సంస్థవారు, కొత్తపద్ధతిని విదేశ కరెన్సీలో నిధుల సమీకరణకుగాను ప్రపంచ బ్యాంకువారితో ఈ సంవత్సరంకూడా సమాలోచనలు జరపగలరని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. మెహతా పేడబ్బాట పత్రికా సంపాదకులతో సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

ఈ సంస్థకు ప్రపంచబ్యాంకి నుంచి ఇంతవరకు రెండ కోట్లడాలర్ పరపతి సంపాదించింది. అందులో కోటి 60 లక్షల డాలర్లను భారతి కంపెనీలకు పరపతి సౌకర్యాలకింద మంజూరు చేసింది. ఒక్కొక్క సంస్థకు లక్ష డాలర్ల వరకు బ్యాంకుఅనుమతి, పరిశీలన లేకుండానే వీగ పెట్టుబడిపెడతారు విదేశ త్వరలోనే అమెరికాలో పెట్టుబడి సహకార కేంద్రం నెలకొల్పుతున్నారు.

విద్యార్థినులకు ప్రాచీనుల ఆదర్శం

మద్రాసుగవర్నరు సలహా

తిరుపతి, మార్చి 6: పూర్వం మన దేశంలో మహిళలు అనేక రంగాలలో ముఖ్యమైన స్థానాలు ఆక్రమించారనీ, ఈ నాటి విద్యార్థినులు వారిని ఆదర్శంగా పెట్టుకోవాలనీ, మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురామ్ మెహ్రా ఇటీవల ఇక్కడి శ్రీపద్మావతి స్త్రీల కళాశాల వసతిగృహం వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

కళాశాల ప్రధాన అధ్యాపకురాలు శ్రీమతి కె. రాజేశ్వరమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు. వసతిగృహంలో ప్రస్తుతం 170 మంది విద్యార్థినులు ఉన్నారనీ, త్వరలో రెండు భవనాల నిర్మాణం పూర్తికాగలదనీ తెల్పారు. విద్యార్థినులతో పాటు అధ్యాపకురాండ్రుకూడా ఈ వసతి గృహంలో ఉంటున్నారని వివరించారు.

వసతిగృహం క్రమశిక్షణ యుతంగా నిర్వహింప బడుతున్నందుకు, అధ్యాపకురాండ్రుకూడా దీనిలో ఉంటున్నందుకు గవర్నరు సంతోషం ప్రకటించారు.

వార్షిక వ్యాయామక్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు శ్రీమతి మెహ్రా బహుమతులు తించిపెట్టారు. కుమారి వై. జయమ్మకు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్, "బ్లూహౌస్"కు ఆటలలో ఛాంపియన్‌షిప్ లభించాయి.

కుమారి బి. పర్వతివర్ధని కందవ పరుర్పణం చేశారు. (స్వ. వి.)

రెండవ పంట

రావస్పేండ మార్చి 6: సాధ్యమైనంత త్వరలో ఆహార స్వయం సమృద్ధి సాధించటానికి దేశవ్యాప్తంగా రెండవ పంట పండించాలని పాకిస్తాన్ యోచిస్తున్నట్లు పాకిస్తాన్ ఆహారశాఖ మంత్రి జఫి ఇంటాజ్ అహ్మద్ ఖాన్ వెల్లడించారు.

వారాంతికి హెచ్చుస్థాయిలో ఈ అవసరాన్ని తీరగలగటానికి దేశంలో ఒక్క అంగుళం కూడ సారవంతమైన పొలం చెయకుండ వదిలిపెట్టేది లేదని అయనస్పష్టంచేశారు.

వేలము

పశ్చిమగోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకాలోని నిడదవోలు గ్రామములోని, జిల్లా పరిషత్తు వారియొక్క క్వారీనుండి ఒక సంవత్సరకాలము, అనగా, 1960-61 సంవత్సరానికు రాయి, మట్టి త్రవ్వుకొను హక్కును, జిల్లా పరిషత్ డిప్యూటీ సెక్రటరీగారిచే ది 17-3-60 తేదీన పా॥ 4 గంటలకు యిసుక పట్లసంగిడిరహదారి బంగళాలో బహిరంగముగా వేలము వేయబడును.

వేలము షరతులు వగైరాలు జిల్లా పరిషత్ కార్యాలయమునందుగాని, జిల్లా పరిషత్ రెవన్యూ ఆఫీసు, ఏలూరువారి నుండిగాని లేక కొవ్వూరు లైసెన్సు ఇన్ స్పెక్టరుగారివద్దనుండి గాని పొందవచ్చును. పి. వీ. రెడ్డి, సెక్రటరి.

జిల్లాపరిషత్, పశ్చిమగోదావరిజిల్లా. ఏలూరు, 1-3-60.

యువతులను గురించి

పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి, ప్రతిపురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత, సూక్ష్మవివరాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి, వెల రూ. 3-50. పోస్టు ఖర్చులు ఉచితం. మూర్తి అండు వినాయకం, 83, పీటర్సన్‌రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకూ పోష్టుద్వారా పంపబడును.

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ తూర్పు ఉత్తర పశ్చిమదేశ యాత్ర

భూప్రదక్షిణం: 7500 మైళ్లు!! 75 రోజులు!!! 65 క్షేత్రములు!!!!

20-4-60 తేదీన రెండు రైలుపెట్టెలతో జగన్నాథం, కాశీ, బదరీ, కాశ్మీర్, పంచద్వారకలతో, పంచజ్యోతిర్లింగములతో 65 క్షేత్రములు దర్శనీయములు. బదరీ - కాశ్మీర్ - రానుపోను బస్సుచార్జీలు, రెండుపూటల బ్రాహ్మణ భోజనంతో సహా టిక్కెట్టు 1 కి రూ. 400 లు. కొద్ది సీట్లు మాత్రమే గలవు.

వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి, చిత్తూరు జిల్లా

డాక్టర్ షిగ్రీ పొందండి!

ఇంటిలో తిరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Iullundur City



డెంటానిక్

అంటి సెప్టిక్ టూత్ పౌడరు

రోజూ వాడుటకు ఆదర్శమైనది.

దంతములకు మెరుగునిచ్చును

చిగుళ్లకు బలమిచ్చును

నోటి దుర్వాసన పోగొట్టును

మనోహరమైన శ్వాసనిచ్చును

బెంగాల్ కెమికల్ కలకత్తా: బొంబాయి: కానూర్పు,

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:॥ మెసర్సు ఆర్. ఎల్. గౌండర్ & కం 59, బందరు కోథి మద్రాసు-1. ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు మెసర్సు. సత్యనారాయణ ఫార్మసి. కుమ్మరి వీధి. విజయవాడ - 1 & విజయనగరం.

అది ధీరజ్ ప్రెసిడెంట్



నివిదర్శంగలు మరియు తకమంలో దొరకు ఉన్నది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు

కీరన్ అండ్ కో.

బొంబాయి - కలకత్తా - మద్రాసు

ఢిల్లీ - లక్నో - అహ్మదాబాద్

ప్రెసిడెంట్ పేరా వాడండి

ఎందువల్ల పాంక్స్ 'నో మోస్' తొట్లనే తప్పక ఎన్నుకొంటారు?



* అవి వాల్వులేని సైఫన్ పద్ధతిమీదపనిచేయగలవి
* అవి దోమలను చేరనీయనివి
* అవి దిట్టముగాపనిచేయు సామర్థ్యముగలవి
* అవి పరిపక్వమైన ధరగలవి
* అవి మీ సమ్మిక్కను వృద్ధి చేయునవి

ఇండియా. మలేరియా ఇన్‌స్టిట్యూట్ వారు ఆమోదించినవి.

జే. బి. నార్టన్ & సన్స్ లిమిటెడ్

స్టీఫెన్ హౌస్, కలకత్తా.

JB-5-59

క్రొత్తది!

ఎస్ట్రెలా

REGD. TRADE MARK

రేడియో బ్యాటరీ

శ్రేష్ఠత, అద్భుతమైన పనితనము, చికాకులులేని సర్వీసు మొదలగు ప్రత్యేకాంశములతో తయారుచేయబడినది

ఎస్ట్రెలా రేడియో బ్యాటరీయొక్క ఒకటోదకమైన నాణ్యతకు కారణము:

* త్రైపెర బ్యాటరీలను తయారుచేయుటలో 20 సంవత్సరముల అనుభవము
* పూర్తిమైన పరిశోధనలు మరియు కఠినమైన పరీక్షలు జరుపబడుటు
* ఉత్తమమైన అంతర్జాతీయ ప్రమాణములకు తగినట్లుచేయబడి చేయబడిన యీ రేడియో బ్యాటరీ వెంటనే దొరకతోంది.

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్ బొంబాయి

బ్రాంచీలు: బొంబాయి-మద్రాసు-ఢిల్లీ-కలకత్తా-కాన్పూరు

ERB-02

గంటల పంచాంగం

వికారినామ సం॥ ఫాల్గున శు॥ ఏకాదశి 1960 సం॥ మార్చి 9 బుధవారం
శు॥ ఏకాదశి 13-19 పుష్య పూర్తి వ॥ గం॥ 12-57 ల 14-41 కు
కు॥ ద్వాదశి మార్చి 10 గురువారం
గు॥ ద్వాదశి 13.36 పుష్యమి 6-18 వ॥ గం॥ 14-12 ల 21-54 కు.

ఆంధ్రపత్రిక

ఉపలేఖనివి మొదలించిన
పరవర మహాప్రియము తన మనసంబున తగు దా
పొడుంతు నవి పియకునికి
కరాయణము పరమదర్శపతములు కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ ఫాల్గున శు॥ ఏకాదశి
బుధవారం

మొరార్జీ సమర్థన

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ ప్రతిపాదించిన బడ్జెట్ ఎంత భారంగా వున్నదో, దాన్ని సమర్థిస్తూ వారు రాజ్యసభలో చేసిన వాదం అంతవంతగానూ వుంది. వేసినపన్నులు అంతపెద్ద భారమైనవేమీ కావనీ, అయినా దేశంలో సాగుతున్న అభివృద్ధి కృషికి ప్రజల చేత త్యాగం చేయించడానికిఇదిబలమార్గంగా అందరూ ఆమోదించాలని ఆర్థిక మంత్రి కోరారు.

దేశం అభివృద్ధికోసంప్రజలు త్యాగం చెయ్యవలసినమాట నిజమే; అయితే ఆఅభివృద్ధివల్ల వారికి వ్యక్తిగతంగా కన్పిస్తున్న లాభం ఏమిటో కూడా ఇక్కడ ఆలోచించుకోవాలి ప్రణాళికా సంఘం రెండో ప్రణాళిక తయారు చేసినప్పుడు దేశంలో పన్నులవల్ల 800 కోట్ల రూపాయలువస్తే చాలునన్నది. గత నాల్గు సంవత్సరాలలో వేసిన పన్నులవల్ల అంతకంటే ఎక్కువ ఆదాయమే లభిస్తున్నది. ఈ ఏడాది వేసినపన్నులవల్ల ఈ ఆదాయం ఇంకా బాగా పెరిగే అవకాశం వున్నది. ఇందులో ప్రజలు త్యాగం చేయనిది ఎక్కడ? అయితే, ఆ త్యాగానికికూడా హద్దుఒకటి వుంటుంది.

దేశంలో ధరలుతగ్గి చేతిలో నాల్గుడబ్బులు కన్పిస్తూ వుంటే మధ్యతరగతి ప్రజలు కొంత వరకు ప్రభుత్వం వేస్తున్న పరోక్షపు పన్నుల భారాన్నిభరించ గల్గుతారు. కాని ఆ ధరలు తగ్గే ఎత్తు ఎక్కడా కన్పించదు. ప్రథమ ప్రణాళిక సమీక్షలోనే ప్రణాళికా సంఘం ఈవిషయమై స్పష్టమైన హెచ్చరిక చేసి వున్నది. ఆ హెచ్చరికను ప్రభుత్వం పాటిస్తున్న లక్షణం ఎక్కడా కన్పించదు.

ధరలు పెరగడమన్నది ఇప్పుడు కొత్తగా ప్రారంభం కాలేదు; 1955 లోనే ప్రారంభమైంది. 1953 నాటి ధరలను ప్రాతిపదికగా తీసుకుంటే 1956 నాటికే అవి నూటికి 12 వంతులకు పైగా పెరిగినవి; ఇక రెండో ప్రణాళిక అమలులోకి వచ్చిన తర్వాత పెరుగుదకు హద్దు అనేదే లేకుండా పోయింది. ప్రభుత్వంవారి అంచనాల ప్రకారం 1958-1959 లో ఆహారధాన్యాల ధర నూటికి నూరు వంతులు పెరిగిపోయింది. ఈ పెరుగుదలను అరికట్టడానికి ఏమీ చేయలేక పోతున్నారు.

పన్నుల ద్వారా ప్రజలలో [illegible] పెరిగిన కొనుగోలు [illegible] తగ్గించవచ్చునన్నది [illegible] సమర్థనీయమైన [illegible] అయినా; అది కొత్త [illegible] పథకంలో వేసిన పన్నుల విషయంలో మాత్రం అనువర్తించదు. ఈ పన్నులు చాలాభాగం లక్షుపరిశ్రమలను, రోడ్డు రవాణాను, సినిమా పరిశ్రమను దెబ్బతీసేందుకు మాత్రమే పనికివస్తవి. అంతేగాని దేశంలో ముఖ్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చేందుకు ఏమీ ఉపయోగపడవు. పైగా అవి ఇంకా పెరిగిపోయేందుకే ఉపయోగపడే లక్షణం వీటిలో వున్నది.

ప్రభుత్వం అనుసరిస్తున్న లోటుద్రవ్య విధానం వల్ల నే ధరలు తెగపెరిగి పోతున్నవి; దానికి ఈ పన్నులు తోడవుతున్నవి. అదనపునోట్ల చెలామణీ విధానం ధరల పెరుగుదలకు ఒక పెద్దకారణం కాదన్న అపోహవున్నట్లు కనిపిస్తున్నది. కాని ఈ విధానానికి సంబంధించిన లెక్కలు ఏవిధంగా వున్నవో పరిశీలిస్తే అపోహకు ఎక్కడ తావుకన్పించదు. మొదటి ప్రణాళికలో (మొత్తం ఐదేళ్ళలోను) ముందు 192 కోట్ల మేరకు నోట్లు అచ్చువేస్తే సరిపోతుం దనుకున్నారు; అది చాలలేదు. దాన్ని 291 కోట్లకు పెంచారు. మొదటిప్రణాళిక పూర్తిలయిన తర్వాత ఈలోటు ద్రవ్యవిధానం క్రింద 531 కోట్ల మేరకు అదనపునోట్లు చెలామణీలోకి వచ్చినట్లుతేలినది. అంటేముందు అనుకున్న దానికంటే ఇది రెట్టింపు అయిందన్నమాట. రెండో ప్రణాళికలోగూడా ఈ వ్యవహారం అందుకు భిన్నంగా లేదు. ఇప్పటి ప్రణాళికలో మూడు సంవత్సరాలు పూర్తిఅయ్యేసరికి దాదాపు 8-9 వందల కోట్లు ధనం చెలామణీలోకి వచ్చింది. పైగా మొదటి ప్రణాళిక నాటి పరిస్థితులు, రెండో ప్రణాళికనాటి పరిస్థితులు ఒక రకంగా లేవు. మొదటి ప్రణాళిక నాటికి ఇంకా మన జమకు స్టర్లింగ్ నిల్వలు పుష్కలంగా వున్నవి; ఇప్పుడు అవి అంతగా లేవు. దీనికి తోడు విదేశీ దవ్వం ఇబ్బంది కూడ ఏర్పడింది. ఈ పరిస్థితిలో ధరలు అదుపులో పెట్టక, వాటి పెరుగుదలకు అనేక కారణం ఏమిటో గ్రహించక అధికంగా పరోక్షపు సుంకాలు విధిస్తే అది ప్రజలకు సమాజ న్యాయం సమకూర్చడం గాని, సమాజ భద్రతను సమకూర్చడంగాని కాదు.

అగ్నిప్రమాదాలు

మండు వేసంగి వచ్చిందనగానే మన గ్రామాలలో అగ్నిప్రమాదాలు, అందుతో నిరాశ్రయులైన అనేకప్రజ, ఆస్తి నష్టం ఒకొక్కప్పుడు జననష్టం ఇవన్నీ ఏటా మామూలయి పోయినవి. కాని ఈ యేడు మరీ విశేషమేమంటే ఇంకా వసంతమైనా రాలేదు కాని అగ్నిప్రమాదాలు అప్పుడే ఆరంభమైనవి.

ఇటీవల శ్రీకాకుళం జిల్లా మందసాగ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం మరీ భయంకరమైనది. అయిదువేల మంది ఇందు మూలంగా తలదాచుకొనే తావులేక నిరాధారులయ్యారు. మూడు లక్షలదాకా ఆస్తి పాస్తులు పరమరమ్మీతి అయినవని. వెయ్యి ఇళ్ళు, పశువులు కొన్ని, ముగ్గురు స్త్రీలు కూడ ఆ ప్రమాదంలో ఆహుతి అయినారు.

అట్లే మామందూరు (చిత్తూరు) ములకంపల్లి (విశాఖపట్నం) అనంతపురం జిల్లాలో ఒక గ్రామం, బైరాపురం, ఉపమాకశివారు మామిడివానిపల్లి, మైదుకూరు దగ్గర ఒకపల్లె బాగ్గులపల్లెలో హరిజనవాడ, అరకటవేముల (ప్రొద్దుటూరు పాంతం) లో హరిజనవాడ— మొదలగువానిలో ఎంతో కొంత ధననష్టం అగ్నిప్రమాదాలతో జరిగింది. కాకినాడ బాంకీటలో ఒకచోట, బాపట్లలో ఒకచోట - అగ్ని ప్రమాదాలు సంభవించినవి. దాచేపల్లిలో 40 వాములు జొన్న చొప్ప నరిగిపోయి నష్టమైనవి. రెడ్డివారి పల్లెలో 50 పుట్ల ధాన్యం, 35 ఇళ్ళు, సుమారు 20 వేల రూ॥ ఆస్తి నష్టమైనది.

ఇలా యిటీవల పది పదిహేను రోజులలో జరిగిన అగ్నిప్రమాదాల విస్తృతి పరిశీలిస్తే మనం ఎంతో జాగ్రత్త తీసుకుంటే గాని, ఈ యేడు వేసవిని సులువుగా గడపలేమేమో అనిపిస్తుంది.

ప్రతి చోటా కనీసం తాలూకా కేంద్రాలలో అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు జరుగవలెనన్నది అమలులోకి రావాలి. ఎక్కడికక్కడ తగినంత సిబ్బందితో ఈ అగ్నిమాపక కేంద్రాలు ఏర్పడితేగాని సమయానికి ఆదుకొనుటకు వీలుండదు. అనేక తావులలో అగ్నిమాపకదళాలున్నా నీటి పొదుపుకు అందుబాటులో లేకపోవడంలాంటి ఇబ్బందులూ, తగినంత సిబ్బంది లేకపోవడం, తగిన పరికరాలు, సాధనాలు సమకూర్చకపోవడం ఇలాంటివి కూడా తలుచుకు వింటంటాము ఇవన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి ఆయా తావులలో అవసరమైన ఏర్పాట్లన్నీ ముందే జరగడం మంచిది. ఎప్పటికప్పుడు వార్తరాగానే, వెళ్ళుటకు సర్వసిద్ధంగా ఉండునట్లు ఆయా కేంద్రాలకు ఉత్తర్వులివ్వడం కూడ ప్రభుత్వం చేయవలసిన పనులలో ఒకటి. ఎలాగూ వారు వెళ్ళరా అని కాక కొంతమంది అందోళనను వ్యక్తపరచే పనులన్నీ జరిగితే గాని, ఎక్కడికక్కడ అధికారులూ వారో తగినంత చుఱుకుగా పనులు జరపడం సంభవం కాకపోవచ్చును.

అవసరమైతే నిరాశ్రయులకు తగిన సాయం చేయుటకు ఆయా పట్టణాల సంఘసేవా దళాలు, కేంద్రాలు ఏర్పడడం కూడ అవసరం. ప్రభుత్వాలతో పాటు ప్రజాసహకారం లభించునట్లు చేయవలసినదంతా ఈ సాంఘిక సంస్థలు చూచుకొనగలగాలి.

ఏదో ప్రమాదం జరిగిన తర్వాత జరుగవలసిన పనులకైనా, ముందే కొన్ని ప్రాథమికమైన ఏర్పాట్లూ అవి చేసుకొని ఉన్నట్లయితే చకచకా అందవలసిన సాయం బాధితులకు అందగలదు. దప్పి అయినప్పుడు బావి త్రవ్వడం పద్ధతి ఏమంతి బాగు గనక!

హైదరాబాద్, మార్చి 7: రాజ్యభాషా స్థానాలకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ నుండి జరుగుతున్న ఎన్నికకు 8 మంది అభ్యర్థులు నామినేషనులు దాఖలుచేశారు. పరిశీలనానంతరం అన్ని నామినేషనులు సక్రమంగా వున్నట్లు ప్రకటించారు. ఉపసంహరణకు మార్చి 10 వరకు వ్యవధి వుంది.

అభ్యర్థులు శ్రీ గోపాలరెడ్డి. డాక్టర్ కె యల్. నరసింహం, జె. సి. హనిరెడ్డి, కె పున్నయ్య, అళ్ళగడ్డ లీఖాన్ (కాంగ్రెసు అభ్యర్థులు), శ్రీ బసవ పున్నయ్య (కమ్యూనిస్టు) శ్రీ ఎస్. విలియమ్స్, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ.

పరిష్కర్త నియామకానికి ప్రభుత్వం అంగీకరించదు

స్టేట్ బ్యాంక్ సిబ్బంది కోర్కెలపై లోక్‌సభలో మొరార్జీ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 7: స్టేట్ బ్యాంకుకూ, దాని సిబ్బందికీ వచ్చిన వివాదాన్ని మధ్యవర్తిపరిష్కారానికి (అర్బిట్రేషన్‌కు) తరలాలన్న సూచనను ప్రభుత్వం అంగీకరించజాలదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో అన్నారు.

(మొరార్జీ ప్రసంగం చాలాసేపటికు నిన్న నే ప్రకటించాం—సం.)

శ్రీ ఎస్. జి. గోరే (ప్రభృతులు) ప్రతిపాదించదలిచిన వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వటమూ, ఇవ్వకపోవటమూ అన్న అంశంపై చర్చలో పాల్గొంటూ శ్రీ దేశాయ్ ఇంకా ఇటా అన్నారు ఇతర బ్యాంకులకుకూడా ఉద్యోగులు కోరికల జాబితాలను అందజేశారు. ఈ విషయాన్ని సరియైనపద్ధతిలో పరిశీలించేందుకు ఎటువంటి యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలనేదానిని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇటువంటప్పుడు ఒక్క స్టేట్‌బ్యాంకు కంటరీ ఆర్బిట్రేషన్‌కు ఒప్పుకొనటంలో లాభం వుండదు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించదలిచినవారు ఉన్నవిషయాలనవున్నట్లుగా చెప్పలేదు. ఫెడరేషన్‌తో సంప్రదింపులు జరుపబడ్డాని నేను బ్యాంకు చైర్మన్‌కు చెప్పానటం శుద్ధఅబద్ధం. బ్యాంకు చైర్మన్‌కూడ జరిగిన సంభాషణ గురించి పరికి ఎట్లా తెలుసో వాకబు చేయటంలేదు. వీరి ఆత్మలు అప్పుడు అక్కడవుంటే తప్ప మేమేమిరుట్లాడుకొన్నామో వీరికి తెలియటానికి వీలులేదు.

సిబ్బంది ఫెడరేషన్ ఉద్యోగ పనితులమార్పులగురించీ, బోనస్సును గురించీ మాటిమాటికీ కోర్కెలు తీసుకురావటం మొదలు పెట్టింది. ఇట్లా విడివిడిగా వ్యవహరించటంవల్ల కోర్కెలు పెరిగిపోతూండటం పనిమీద శ్రద్ధతగ్గిపోతూ వుండటం సంభవిస్తోంది. అందుచేత పని సవ్యంగా జరుగటం చూసే బుద్ధిశక్తితో కోరికలన్నిటినీ తెలపవలసిందిగా యాజమాన్యం కోరింది. దీనినే ఈ అభ్యర్థులు, 'యాజమాన్యం మాట మీదనే సిబ్బంది కోరికల జాబితా సమర్పించినట్లుగా చెపుతున్నారు.

ఫెడరేషన్ కోర్కెలు జనవరి 1958 అక్టోబరు నెలలో అందచేసింది ఆ కోరికలన్నిటికీ ఒప్పుకొంటే బ్యాంకు పాలకు 4 కోట్ల రూపాయల అదనంగా ఖర్చు పెట్టవలసి వుంటుంది. ఇది గొంతెమ్మ కోరిక కాబట్టే మరేది గొంతెమ్మ కోరికో నాకు తెలియదు.

సిబ్బంది ఇటువంటి కోరిక కోరినా యాజమాన్యం ఫెడరేషన్ అధ్యక్షునితోనూ, ప్రతినిధులతో సూచించి, కూర్చుని అనేకసార్లు చర్చలు జరిపింది. వివిధ కోరికల తేలుకు ప్రత్యేక విషయాలు పరిశీలించబడ్డాయి. ప్రస్తుతఉద్యోగ పరిస్థితులు చాలా బాగా వున్నవని, దేశంలో ఈ సమయమైన ఉద్యోగ పరిస్థితుల కోసంలో వున్నాయనీ చెప్పబడింది అయినా వారికి వప్పలేదు. ఇప్పుడన్న జీతాలక్కిళ్ళి ప్రకారం మెంటు పనియంలు ఇచ్చేందుగను వచ్చే ఏడ్లలో బ్యాంకు 125 లక్షల పైచిలుకు డబ్బు అదనంగా సమకూర్చుకోవాని కూడ తెల్పబడింది.

ఈ కోరికలు అవాస్తవికమైనవనీ బ్యాంకు తాహత్తుకు మించినవనీ స్పష్టం చేయబడింది. ఈ కోరికలను వివాదాస్పదాన్ని బట్టి ముందు పనులు నిర్ణయించి తేలియజేయవలసిందిగా కూడా యాజమాన్యం కోరింది. కాని ఆ తీర్మానంలో ఫెడరేషన్ నుంచి ఏమీ రాలేదు. అయినా సంప్రదింపులు ఆగలేదు. కొనసాగుతూనే వున్నాయి. బ్యాంకు చైర్మన్ ఫెడరేషన్ అధ్యక్షునికి మరికొన్ని సూచనలుకూడా చేశారు. కాని వారు వాటిని గురించి ఆలోచించనే లేదు.

పిమ్మట ఫెడరేషన్ అధ్యక్షుడు సంప్రదింపులు నిలుపుదల చేయాలని 1959 నవంబరు 22 న ఫెడరేషన్. సంప్రతింపులు విఫలమైనాయనే అభిప్రాయం వెల్లడిస్తూ, యాజమాన్యం కలంటరీ ఆర్బిట్రేషన్‌కు ఒప్పుకోవాలంటూ ఒకతీర్మానం చేసింది పాలకు 2½ కోట్ల రూపాయల ఖర్చు తగిలింది. ఇక తెగ్గలికి ఉపశమనాన్ని కూడా కోరింది.

దానిమీదటి యాజమాన్యం, మిగతా బ్యాంకులకు కూడా ఇటువంటికోరికల జాబితాలు అందినప్పుడు ఒక్కసారే బ్యాంకుమాత్రమే కంటరీ ఆర్బిట్రేషన్‌కు పోవటంవల్ల లాభంవుండదని తెల్పింది. ఈ 'జాబితా' లన్నిటినీ సరియైన పద్ధతిలో పరిశీలించేందుకు ఎటువంటి ఏర్పాటు చేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

మొన్న ఫిబ్రవరి 1-న సమ్మెనోటీసు అందచేశారు. 15 న తేదీతర్వాత ఎప్పుడైనా తాము సమ్మెచేయవచ్చునని అందులో తెలిపారు. అది సమంజసం కాదనీ, అటూ సమ్మెచేయరాదనీ యాజమాన్యం వారికి తెలిపింది. ఊరుగా ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జోషీ సంప్రతింపులు మళ్ళీ ప్రారంభించరా అని బ్యాంకు చైర్మన్‌ను అడిగారు.

సంప్రతింపులు భిన్నమైనాయనీ, లేదా విఫలమైనాయనీ అన్నది సిబ్బంది. బ్యాంకు అట్లా ఎన్నడూ అనలేదు. ఈ పరిస్థితులలో ప్రభుత్వంతో సంప్రతించినదే సంప్రతింపులు ప్రారంభించటం సాధ్యంకాదని చైర్మన్ తెలిపారు.

వాతో సంప్రదించారు. సంప్రతింపులకు ఎప్పుడూ నిరాకరించనన్నారు. అయితే దేనిని గురించి అనేది ముందుగా నిర్ణయించుకోవాలనీ నేను చెప్పాను పాలకు పాలగుకొట్ల రూపాలు ఖర్చు తగిలించే కోరిక గురించి సంప్రతింపులు ఎవరు జరుపుతారు? కనుక సంప్రతించవలసిన అంశాల విషయంలో కొన్ని మార్పులు సూచించవలసిందిగా వారికి చెప్పటమయింది. కాని వారు ఆ పని చేయలేదు. ఆక స్మాత్తుగా సమ్మె ప్రారంభించారు. వారి అధ్యక్షుడు శ్రీ జోషీ ఈ సమ్మెకు బస్సుకోలేదనే నా మనస్సు. ఆయన నిస్సహాయుడై వున్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తామని నోటీసు ఇచ్చినవారు శ్రీయుతులు ఎన్. జి. గోరే, ప్రభాత్‌కర్, ఎస్. ఎం. బనర్జీ, జి. కె. ఖడీల్కర్, శ్రీమతి పార్వతీ కృష్ణన్.

పిమ్మట తమ ప్రసంగాలలో ప్రభుత్వం తన విధాని సక్రమంగా నెరవేర్చలేదనీ, బ్యాంకు చైర్మన్ సంతృప్తిరం పైలట్ నిర్దేశాలు ఇవ్వడం ప్రభుత్వంతో సంప్రదించాలన్నారనీ, ఆర్థిక మంత్రితో మాట్లాడవలసి తగ్గవలే అయిన ఉద్యోగులకు గొంతెమ్మ కోరికలనీ, సంప్రతింపులకు సానుకూలత లేదనీ అన్నారనీ, కనుక ఈ సమ్మెకు బాధ్యులెవరైనా వుంటే అర్థికమంత్రేనని, వారు సంతోషపడేనని అన్నారు.

స్టేట్ బ్యాంకు చైర్మన్ సిబ్బంది ఫెడరేషన్ అధ్యక్షునితో సంప్రతింపులలో ఎన్నడూ కూడా కోర్కెల జాబితాను ఉపసంహరించుకోవాలని ప్రతిపూర్వకంగా చెప్పలేదని బ్యాంకు యాజమాన్యం ఇవ్వాళే ప్రకటించింది.

ఈ ప్రకటనలో ఇట్లా వుంది:—

మార్చి 8న బ్యాంకు - చైర్మన్ ఫెడరేషన్ అధ్యక్షునితో ఇట్లా అన్నాగ: సంప్రతింపులు తిరిగి ప్రారంభించటానికి నేను సిద్ధమే. అయితే కోరికజాబితా విషయం ఇప్పుడు ప్రభుత్వం ముందువుంది. కనుక ది అధికారం సంప్రతింపులు సాగటమెట్లా పొసగుతుంది? ఇబ్బందులూ, అసక్యస్తాలూ మొదలైనవాటన్నిటి గురించే విషయమై సంప్రతింపులు ప్రారంభించి వచ్చిన జాబితాలన్నిటినూ ఆలోచించాలిసిందిగా సిబ్బంది పట్టుబట్టే టట్లయితే అందుకు ప్రభుత్వం ఏమి ఏర్పాటు చేస్తుందో వారికి వివరించాలి.

దీనిమీద ఫెడరేషన్ అధ్యక్షునినుంచి బ్యాంకు చైర్మన్‌కు మళ్ళీ జాబు ఏమీ రాలేదు. 4-వ తేదీన సిబ్బంది ప్రదర్శనం, సమ్మె ప్రారంభించారు.

ఆంధ్రలో సమ్మె

రాజమండ్రిలోని స్టేట్ బ్యాంకు బ్రాంచి ఉద్యోగులు, సమ్మెచేయాలనే ఆదేశం అస్పష్టంగా అందినందున, ఇవ్వాళే సమ్మె ప్రారంభించారు.

నరసాపురం బ్రాంచిలోని 15 మంది లో ఇద్దరు తప్ప మిగతావారంతా శనివారంనుంచీ సమ్మెనిస్తున్నారు. అయితే బ్యాంకులో పని మామూలుగానే, ఎట్లా ఇబ్బందీ లేకుండా జరుగుతోంది. ఏజెంటూ హెడ్ కాషియరూ, ఇద్దరూ కూడా పని చేస్తున్నారు.

గుడివాడలోని స్టేట్ బ్యాంకు ఉద్యోగులు ఇవ్వాళే సమ్మె ప్రారంభించారు. ఏజెంటూ, హెడ్ కాషియరూ, ఒక గుమాస్తా ఆఫీసులో వున్నారు. డబ్బు లావాదేవీలన్నీ తెలుగు కో-ఆపరేటివ్ బ్యాంకులో జరుగుతున్నాయి.

బొగ్గుకోసం నెల్లూరు చిత్తూరు అడవులు కొట్టకుండా ఆంక్ష

ప్రభుత్వాలోచన: మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 8: అడవులు మత్స్యశాఖల పరస్పరాభివృద్ధి పద్ధతులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ పుల్లరి భారంగా లేదనీ అందువలన అగ్గిపుల్లల సేవ అవసరంలేదనీ అడవులశాఖ మంత్రి శ్రీ పల్లింగరాజు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవ్వాళే అడవులకు రు॥ 1 22 56 600 లు, మత్స్యశాఖకు రు॥ 85,90,900 లు పరస్పరాభివృద్ధి శాఖకు రు॥ 1,48,30,000 లు మంజూరు చేశారు.

చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఇంకా అలా చెప్పారు. "అడవులనుకొట్టివేయకుండా సమర్థవంతంగా ప్రభుత్వం వారు చర్యలు తీసుకుంటారు. అటవీశాఖ ఉద్యోగులు కొండజాతి వారిచేత వెట్టిచాకిరీ చేయించకుండా చేస్తాము. వెట్టిచాకిరీ పద్ధతి అనుసరించటానికి అవకాశంలేదు. పరిపాలనలో అవినీతి ప్రభుత్వచర్యల ద్వారానే గాక ప్రజలలో నైతికస్థాయి పెరిగితేగాని పోదు.

బంగోలు ఎద్దుల విక్రయశాఖకు మైసూరు బజారు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతము నెల్లూరు, ఒంగోలులో రెండు మార్కెట్లు వున్నాయి.

మద్దానుకుబొగ్గుఎగుమతి చేసేనిమిత్తం కలూరు, చిత్తూరుజిల్లాలోని అడవులు నరికివేస్తున్నారు. మద్రాసుకు బొగ్గు ఎగుమతిని నిషేధించటానికి వ్యాయము కాదు. కాని కర్రెలను బొగ్గుకింద విపరీతముగా మార్చకుండా అగువుచేసే విషయం ఆలోచిస్తాం. అడవులలో దొంగతనాలను అరికట్టి ఆదాయాన్ని కాపాడతాము. జాల్లకు విక్రయ పొదుపర్యాలను అధికంచేసి, సైలాసీ పలలు వాడకం ఎక్కువ చేస్తాము" అన్నారు.

అంతకు పూర్వము జరిగిన చర్చలో శ్రీమతి వై. సీతాకుమారి (కాంగ్రెసు) చింతచెట్లను నరికకుండా ప్రభుత్వము గట్టిచర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీ షేక్ మాలాసాహెబ్ (కాంగ్రెసు) మేలు, చింతచెట్లను కొట్టివేయకుండా చూడాలన్నారు. ఒకవైపు వనమహోత్సవం మరొకవైపు వనవిధ్వంసం జరుగుతూ వున్నాయని చెప్పగలం.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) అడవులలో పశుకేంద్రాలను ఏర్పాటు చేయాలనీ, పిడుగులను పెంచితే ఆదాయం వస్తుందని సూచించారు.

శ్రీ పుత్తిల సుబ్బారాయుడు మాట్లాడుతూ మత్స్యపరిశ్రమాభివృద్ధికి అనువైనజాలతో చక్కని పథకాలు రూపొందించి ఏర్పాటు చేయాలని కోరారు. తీరం వెంబడుండే కుటుంబాలవారి జీవనోపాధి అవసరాలను తీర్చేనిమిత్తము సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు.

మంత్రి జవాబు ఇచ్చిన తరువాత పద్దులను ఆమోదించారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

హైదరాబాద్, మార్చి 8: భారత రక్షణమంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ నిన్న యుద్ధతంత్రి శిక్షణాలయమును చూచి అక్కడ ఉద్యోగులతో మాట్లాడి వచ్చారు.

సహకార సంస్థల కార్యకర్తల శిక్షణ

చిత్తూరులో తరగతుల ప్రారంభం

చిత్తూరు, మార్చి 8 సహకార సంస్థల కార్యకర్తలకు సహకార విధానంలో శిక్షణ ఇచ్చే నిమిత్తం ఇక్కడ ఏర్పాటైన తొలి తరగతులకు ఇదివరకే పనిచేస్తున్న అధ్యక్షులు శ్రీ కుప్పిరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్ర సహకారసంఘం సూచననుబట్టించి సహకారశాఖ ఉద్యోగులు శిక్షణ తరగతుల నేర్పాటు చేశారు. చిత్తూరు పరిధిలోని సహకార సంస్థల అధ్యక్ష కార్యదర్శులు పలువురు శిక్షణ పొందటానికి వచ్చారు.

ప్రారంభోత్సవ సభకు జిల్లా సహకార సభ్యుడు శ్రీ పి. చిన్నమరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీనివాసులుగారు శిక్షణ ఉద్దేశాలను వివరించి శ్రీ కుప్పిరెడ్డి తరగతులను ప్రారంభిస్తూ, సహకార విధానం విఫలం కావడానికి సామాన్య ప్రజలకందుబాటులో లేదని, విన్నించారు. సహకార విధానాలు మనకాలానికి క్రొత్తవి కావనీ, వీటిని మన పూర్వీకులు గడచిన కొలది సంవత్సరాలుగా అనుసరిస్తూనే ఉన్నారని శ్రీ జి. రామమూర్తిగారన్నారు. "ప్రజావాణి" సంపాదకుడు శ్రీ సిద్ధయ్య నాయుడు ప్రసంగిస్తూ సంస్థల కార్యకర్తలు నీతి, నిజాయితీలు కలిగి ప్రవర్తిస్తే సహకార విధానం చక్కగా పనిచేయగలదని, కాపాడారు. నిర్వహణాధికారి శ్రీ అరణాచలం వందన సమర్పణం చేశారు.

పోలీసు కుటుంబాల సహాయార్థం ప్రదర్శనం

హైదరాబాద్, మార్చి 8: పోలీసుల కుటుంబ సంక్షేమసంఘం సహాయార్థము ఆదివారంనాడు చైనీస్ గార్డెన్సులో వృత్తిప్రదర్శనం ఏర్పాటైంది. తెల్లవారేవరకు జరిగిన ఈ ప్రదర్శనములో రాజధాని అధికార, అనధికార ప్రముఖులు అనేకమంది పాల్గొన్నారు. కొన్ని వ్యాపారసంస్థలు ఇచ్చిన వస్తువులను వేలం వేశారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు ఎ. కె. కె. బంబీయార్, నగర పోలీసు కమిషనర్ శ్రీ బి. కల్యాణరావు ప్రదర్శనం జయప్రదం అవటానికి తోడ్పడ్డారు.

శ్రీ కెళ్ళ రామమూర్తి సిద్ధాంతి మృతి

చీరాల, మార్చి 8: ప్రఖ్యాత జ్యోతిష శాస్త్రవేత్త శ్రీ కెళ్ళి రామమూర్తి సిద్ధాంతి ఈ 1వ తేదీరాత్రి గుండెజబ్బుతో మరణించారు. వారి వయస్సు 69 సంవత్సరాలు. భార్య ఐగురు పిల్లలు ఉన్నారు.

శ్రీ రామమూర్తి గాంధీ ఇర్విన్ ఒడంబడికను మార్చి ఆంధ్రరాష్ట్ర నిర్ణయాన్ని మార్చిజ్యోతిషం చెప్పారు గ్రామస్థులు ఆయనకు "దైవజ్ఞ చక్రవర్తి" అనే బిరుదంఇచ్చి గౌరవించారు.

(స్వ. వి.)

బంజర్ల పంపిణీకి ప్రత్యేక సంఘాల ఏర్పాటు

త్వరలో మంత్రివర్గ నిర్ణయం: ఉపముఖ్యమంత్రి రంగారెడ్డి సూచన

హైదరాబాద్, మార్చి 8: ఆంధ్రప్రాంతంలో భూమి లేనివారికి క్రమంగా భూమిని పంచిపెట్టే నిమిత్తము హైదరాబాద్‌లో పూర్వంవున్నట్లుగా సంఘాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రికి సూచించినట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ కే. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో నిలబడింగారు. త్వరలోనే మంత్రివర్గము ఈవిషయమై నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నామన్నారు.

భూమిశిస్తు పగుపై చర్చకు సమాధానము ఇచ్చి ఆక్షేపకు వచ్చిన వంటివే ముఖ్యమంత్రికి తాము ఈ సూచనను పంపినట్లు శ్రీ రంగారెడ్డి తెలియజేశారు.

1956 జూలై 1 నుండి ఇంతవరకు భూమిలేనివారికి పంచిపెట్టిన భూమి వివరాలను అందజేశారు.

ఈ నివేదికద్వారా అనంతపురం జిల్లాలో 1.58 506 యకరాల భూమిని, కృష్ణాజిల్లాలో 5 యకరాల 67 సెంట్ల భూమిని పంచిపెట్టినట్లు వెల్లడి అవుతోంది.

ఈ పనిని శీఘ్రంగా ముగించి ఉద్యోగులకు జీతాలు ఏమైనా ఇస్తారా అని శ్రీ పంబూరి శ్రీనివాసరావు అడిగారు.

ఇది ఉద్యోగులు చేయవలసిన మామూలు పనులలో ఒకటి అనీ అందువలన ఈనాం పంటూవుండవని మంత్రి అన్నారు.

కనీసం పరిగా పనిచేయని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటారా అని శ్రీ శ్రీనివాసరావు అడిగారు.

ఈ పనిని సంఘాలకు వప్పగించినప్పుడు ఆ అవసరం కలుగదని మంత్రి చెప్పారు.

రాజకీయ బాధితులకు ఇచ్చేవి గాక, ఆక్షేపణలేని భూములను మాత్రము భూమిలేనివారికి ఇవ్వాలని ముఖ్యమంత్రికి తాము సూచించామనీ ఆక్షేపణలేని భూమి కిందకు ప్రాజక్టులకు ఉపకరించే భూములుకూడా వస్తాయని ఉపముఖ్యమంత్రి చెప్పారు. అంగబలం మాత్రంతో గాని, లేపకుండా గాని ప్రాజక్టులకు ఉపయోగించే భూములకు పట్టాలు ఇచ్చేందుకు వీలు లేదని అన్నారు.

అదీ..ఇదీ..

జ్ఞానం నిత్యం ఉపయోగించే వస్తువులలో అనేకరకాలున్నవి. ఆ వస్తువులలో ఒకటి మైనపే బోలేసు. వానిలో ఏది మంచిది ఏది కొడ్డది అన్నది తెలుసుకోవడం క్రమంగా కష్టమైపోతున్నది. ఒక్కొక్క వస్తువును కురించి ఇంతకుముందు మనలో కొల్లలు నూ సభూతో న భవిష్యతి అన్నట్లు గోజా పత్రికలలో, గోడలమీదా, సినిమాలలో, మునిసిపల్ దీపస్తంభాలమీదా ఎక్కువ పడితే అక్కడ మన్నన్నిల ప్రకటనలూ అవి సిద్ధమవుతున్నవి.

ఈ ప్రచారాంశాలలో ఏది నిజమో ఏది తీలో తెలుసుకోలేక అల్లాడే గృహిణుల కోసం ఆస్ట్రేలియాలో ఒక సంస్థ వెలిసినది. "ఆస్ట్రేలియన్ కన్స్యూమర్స్ అసోసియేషన్"—వస్తువులు వాడేవారుల సంఘం దానిపేరు. పత్రికను ఆస్ట్రేలియా శాసనసభ సభ్యులూ మిసెస్

పన్నులు, కరెన్సీనోట్లు చెలామణి పెంచడం పూర్తిగా సమర్థనీయం

రాజ్యసభ బడ్జెటు చర్చకు ఆర్థికమంత్రి సమాధానం

త్వరగా అభివృద్ధిని కోరినప్పుడు కొందరికి కొన్ని చిక్కులు తప్పవని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 7: ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో 1960-61 బడ్జెట్టు చర్చకు సమాధానం చెబుతూ కొన్ని పన్నులు విధించడానికీ, కరెన్సీ నోట్లను అదనంగా చెలామణిలో పెట్టడానికి తాను చేసిన ప్రతిపాదనలను గట్టిగా సమర్థించారు.

ప్రభుత్వం ఆర్థిక విధానాలను, అభివృద్ధి ప్రణాళికలను సమన్వయపూర్వకంగా మొత్తం ఫలితాలచట్రాన్ని పరిశీలించాలేకాని వీటివల్ల ప్రజలలో వీరభారానికి ఎంతగా లాభిస్తున్నదీ, నష్టం తెస్తున్నదనే దృష్టితో చూడవద్దని విజ్ఞప్తిచేశాడు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిబంధనకు లక్ష్యించిన కోటాలను పూర్తిగా సాధించలేక పోగా చ్చు పెరిగాని, గ్యాచ్చు కొద్దీ. రైల్వేలు వంటి వానిలో 'అపూర్వమైన అభివృద్ధి' స్పష్టంగా కనబడుతున్నదని ఆర్థిక మంత్రి విరించారు.

శకంలో పరులు పెరుగుతున్నందుకు అందరితో పాటు తానూ. కొంత కాస్త్రుగానే అందోళన కలదన్నారు. ఈ చెలామణిలోవున్న డబ్బుకు, పురోగతి పథానికి సుస్థిరమైన ఎలాంటి సంబంధం లేదని వాదించారు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి పెంచడం ద్వారా మాత్రమే ధరలను స్థిరంగా వుంచడం లేదా తగ్గించడమే సాధ్యపడగలదన్నారు.

8 రోజుల బడ్జెటు చర్చకు సమాధానంగా శ్రీ మొరార్జీ దేశాయ్ సుదీర్ఘమైన లాలీయ ప్రసంగం చేశారు. ధరల పెరుగుదలకు కమ్యూనిస్టులు ప్రధాన కారకులని ఆరోపించారు. కమ్యూనిస్టులు ఒకవైపున ఉత్పత్తి తగ్గుదలకు పిలుపునిస్తూ "ధాన్యం నిల్వలు ఊడి. మంచిధర వచ్చేంతవరకు విక్రయించకుండుదురు" అని చెబుతూ మరొకవైపున ప్రభుత్వం దగ్గరకుబచ్చి "ధాన్యాల వ్యాపారం ప్రభుత్వమే కొనసాగించాలి" అని వాదనచేస్తూ రెండూ కాళ్ళతో వ్యభిచరిస్తున్నారని విమర్శించారు.

భారతదేశం ఎంతగా అభివృద్ధిచెందినదీ, పొరుగుదేశ ప్రధాని శ్రీ కృష్ణమేనన్ కలకత్తా సభలో చేసిన ప్రసంగపు అర్థం మంత్రి ఉదాహరించారు కమ్యూనిస్టులకు సమాధానంగా కమ్యూనిస్టు ప్రధాని చెప్పిన కింద వాక్యాన్ని కరవని కమ్యూనిస్టులు ఎంతమెచ్చినా, భారతదేశ ప్రజలు తాను నిర్ణయించుకున్న పథంలో ముందుకుపోతుంది" అనే వాక్యాన్ని గదివారు.

ప్రధాని శ్రీ నెహ్రూను విమర్శించే ధైర్యంలేదా శ్రీ మొరార్జీ బడ్జెట్టు ప్రవేశపెట్టినప్పుడు ప్రధానిని

వెనుకబడిన జాతుల విద్యార్థులకు సహాయం

ఉపకార వేతనాలకు 5 లక్షలు

గుంటూరు, మార్చి 2: విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ప్రభుత్వ స్త్రీల కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరం బడ్జెటులో వెనుకబడిన జాతులవారికి ఉపకార వేతనాలకు గాను 5 లక్షల రూపాయలు కేటాయించబడినదని అడిషనలయిన కాలంలో విద్యార్థులకు అందేందుకు ఒక సంఘాన్ని నిర్మాణం చేయాలని నిర్ణయించామని చెప్పారు.

వీన్నివాళ్ళ శ్రీమతి టి. వసుంధరాదేవి ప్రాగతిమిచ్చారు. శ్రీమతి పంకజం నివేదిక సమర్పించారు.

మంత్రి ప్రసంగిస్తూ స్త్రీలు విశేషంగా గుర్తుపుకోవలసిన పదం యీ రోజుల్లో ఎంతైనా కలదని స్త్రీలు చిరుప్రకృతులే తమ పిల్లలకు శ్రద్ధాభక్తులతో విద్యాబుద్ధులు నేర్పి ఆదర్శ పౌరులుగా రూపొందించుకో గలరని అంగువల్ల ప్రభుత్వ స్త్రీలవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హాస్టలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థినులు యన్. సి. సి. లో ఉత్సాహంగా చేరాలన్నారు. పురపాలక సంఘ అధికారులు స్త్రీల కళాశాలకు కలిగిన అసౌకర్యాలు త్వరలోనే తొలగింపబడగలవని ఆశీర్వదించారు. సంగీతవృత్తి పాటక ప్రదర్శనాలయిన తిరువాతి మంత్రి గౌరవార్థం భోజనవిందు ఏర్పాటుచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వసుంధరాదేవి విందులు సమర్పించారు.

వెనుకబడినజాతుల సభలో అల్లూరి విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 2: ప్రదేశ ఆంధ్రప్రదేశ్ వెనుకబడ్డజాతుల విద్యార్థి మహాసభల ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖా మాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు భారతదేశం ఆర్థికంగాను పారిశ్రామికంగాను చాలా వెనుకబడి ఉందని, కనుక భారతీయులందరు కృషి చేసి ప్రపంచంలో ప్రముఖస్థానం పొందగలవని అవకాశం ఎంతైనా కలదనీ అన్నారు. రాజకీయంగా భారతదేశం ఎంతో ముందుందనే విషయం మరువరాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమాజవాద సమాజమును నిర్మించాలని కాంగ్రెసు నిర్ణయించుకున్న కారణాన దేశంలోని ప్రజలందరి క్షేమంతో పంచవర్ష ప్రణాళిక తీవ్రంగా జరుగవలసియున్నది. దేశ జనాభాలో అధిక సంఖ్యాకులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడియున్నారనేమాట అందరు అంగీకరించిన విషయమే. వారి అభివృద్ధికి అనేక విధములైన కృషి జరుగుతున్నది. విద్యారంగంలో అనేక సౌకర్యములు చేస్తున్నారు. ఈ సౌకర్యములు అవకాశములు. సద్వినియోగం చేసుకొని వెనుకబడ్డ జాతులవారు తమ స్వయం కృషిలో గణనపొంది అన్ని రంగములలో ప్రముఖస్థానం పొందగలరని నా విశ్వాసం."

సభకు శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షత వహించారు. పట్టాభి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్తి వెంకటేశ్వర్లు మంత్రికి స్వాగతం చెప్పారు.

రైల్వేఉద్యోగులకు విశ్రాంతి గృహం

యార్కాడలో ఏర్పాటు

మద్రాసు, మార్చి 5: రైల్వే ఉద్యోగుల నిమిత్తము యార్కాడలో విశ్రాంతి గృహమును ఏర్పాటు చేయాలని రైల్వేబోర్డు వారు నిశ్చయించారు. ఇందుకు నిమిత్తం ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఇందులవల్ల క్లాసు III, IV ఉద్యోగులకు చౌకగా విశ్రాంతి సౌకర్యాలు పొందగలరు. రైల్వేవారు పాలక్కాడు తిరగతి ఉద్యోగినుండి 4 అణాలు మూడవతిరగతి ఉద్యోగులనుండి 12 అణాలు వసూలు చేస్తారు.

యార్కాడు, పిలగుపు 19 మైళ్లలో వుంది. 4 వేల అడుగుల ఎత్తులోవున్న ఈ స్థలం వాతావరణము ఆహ్లాదకరముగా వుంటుంది. వేలంనుండి అర్కాడికి మంచి రోడ్డు రవాణా సౌకర్యాలు వున్నాయి.

ప్రయాణీకుని దారిదోపిడీ

పొన్నూరు కోట, మార్చి 8: గతి నెల 28వ ఉదయం సైకిలుపై వెడుతున్న పడాల దుర్గియ్యను ఎవరో దారికాచి ఉండవొచ్చు వి. కొరాపుర్ మధ్య అతనిపద్దనున్న డబ్బంతా కొట్టేశారు. ఈ సంబంధంలో పుప్పల అప్పారావును అనుమానించి కొత్తపాడు సెంకడు క్లాస్ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరచారు. దర్యాప్తు సాగుతోంది.

తాటిబెల్లం కేంద్రాలుగా నీరా సంఘాల మార్పు

ప్రభుత్వ ఆలోచన: మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: — రాష్ట్రంలోని నీరా సంఘాన్నింటినీ తాటిబెల్లం కేంద్రాలుగా మార్చాలని ప్రభుత్వము తలపెట్టినట్లు తెలుస్తున్నది. శాసన సభ్యులు మంత్రి శ్రీ కోండా లక్ష్మణ్ ఇవాళ శాసనసభలో శ్రీ కె. సర్వభౌమరావు ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఈ విధంగా చెప్పారు.

ఈ సంవత్సరానికి పెట్టుకొన్న లక్ష్యం ముప్పయి వేల టన్నుల పంచదార పూర్తి అయినట్లయితే వచ్చే మార్చి నాటికి పంచదార కొత్త నీరా సంఘాలను నెలకొల్పాలని నిర్ణయించడమైనదని మంత్రి చెప్పారు. అయితే 1958-59 లో అలస్యంగా మంజూరు అయిన కొన్ని సంఘాలను ఈ సంవత్సరం రద్దు చేయవలసి వచ్చిందని మంత్రి సంఘాలపేర్లను సభ్యులకు అందజేశారు.

తాటిచెట్లు ఈతచెట్లు సంఘాల రిజిస్ట్రేషన్లకు ఎల్లాంటి ఇబ్బందీ లేదనీ మాట్లాడేవారు అల్లాంటి సంఘాలుగా ఏర్పడినట్లయితే రిజిస్ట్రేషన్లకు పంపగలరనీ సంఘాల రిజిస్ట్రీలు అనుమతి ఇస్తారని మంత్రి చెప్పారు.

నీరా సంఘాలకు బెల్లం చేయుటకు అనుమతి ఇవ్వరని అయితే బెల్లము తయారుచేసే సంఘాలకు నీరా అమ్మేందుకు అనుమతి ఇవ్వరని మంత్రి చెప్పారు.



గత నెల 28 వ తేదిన కర్నూలులో జిల్లా వార్షిక రెవెన్యూ స్పోర్టు జరిగాయి. ఈ సందర్భంలో ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రసంగించారు. జాయింట్ కలెక్టరు శ్రీ థార్‌ను. శ్రీ ఎం. వి. రాజారావును, కలెక్టరు భార్యను కూడా చిత్రంలో చూడవచ్చు.

హైదరాబాద్ పూరీ ప్యాసింజర్ రద్దుకారాదు

రైల్వే అధికారులకు శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5: హైదరాబాద్ - పూరీ పాస్ పాసింజరును రద్దు చేస్తూ చేసిన నిర్ణయాన్ని మార్చుకోవలసిందిగా కోరుతూ రైల్వేఅధికారులకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ఎల్లలు సమష్టిగా ఒక విజ్ఞప్తిని పంపుతున్నారు.

శ్రీ వాలిశెట్టి గోపాలకృష్ణయ్య ఇవాళ ఈ రైలుమార్గంపై ఆంధ్ర ప్రజల అభ్యర్థనను తెలుపుతూ శాసనసభ్యులు పంపిన విజ్ఞప్తి నిగూర్చి అడుగగా సభాపతి కాళేశ్వరరావు పై విషయం చెప్పారు.

విజ్ఞప్తిని ప్రభుత్వానికి అందజేశామని వారు కేంద్రానికి పంపగలరని సభాపతి తెలియజేశారు.

శ్రీమతి కె. అమ్మన్నరాజాగారు ఈ రైలు రద్దుమార్పు అడిగినయెడల ఈవిషయం చర్చకు వచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్‌కు రావాలంటే పరాపరి రెండు రెండువున్నాయి. ఈ రైలును రద్దుచేయడంవలన శాసన సభ్యులకు కూడా అసౌకర్యము ఏర్పడుతుందని అని శ్రీమతి అమ్మన్నరాజా అన్నారు.

కొత్తకోటలం కండలు రైల్వేలమంత్రి శ్రీ జగజీవన్‌రాం ఇక్కడికి వచ్చినప్పుడు ఈవిషయాన్ని వారిదృష్టికి తెచ్చినట్లు అడివుంటారని మంత్రి మళ్లీ పూడ పళ్ళింగారాజు చెప్పారు. అప్పుడు కేంద్ర రైల్వేలమంత్రి శ్రీమతి యశోదా రెడ్డికి, పూరి మొంటులోని ఆంధ్రసభ్యులకు ఒకవిజ్ఞప్తిని అందజేయవలసిందిగా సూచించారు.

రైల్వేల సలహా మండలి సభ్యులు అయిన శ్రీమతి అమ్మన్నరాజా యీ విషయమై ఏమిచేశారు అని సభ్యుడు అడిగాడు. చేయగలిగినదంతా చేశామని శ్రీమతి అమ్మన్నరాజా తెలియజేశారు.

"సలహాసంఘంలో నేనొక్కదానిని సభ్యురాలుగా వున్నాను. నా సలహాను ఇతర సభ్యులు ఖాతరుచేయనట్లు కనబడలేదు. డబ్బనలే సలహాసంఘం పనా వేళలో ప్రతిరైల్లో ప్రతి తిరగతికి ఒక పెట్టెను స్త్రీలకు ప్రత్యేకించాలని కోరాను. నా సూచనను తోసివేశారు. స్త్రీలకు పెట్టెను రిజర్వుచేయాలని కేంద్రానికి సిఫార్సు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను" అని శ్రీమతి అమ్మన్నరాజా అన్నారు.

అగాదీర్‌లో మళ్లీ 2 సార్లు భూకంపం

అగాదీర్, మార్చి 6: నేటి తెల్లవారుఝామున 4 గంటలకు అగాదీర్‌లో మళ్లీ రెండు సార్లు స్వల్పంగా భూకంపం సంభవించింది.

నౌకా వైమానిక స్థావరంపద్దలు మెరకన్ పహారా కేంద్రంలో నిలవచేసిన వివిధ పదార్థాలు, స్కూళ్లలో నుంచి గలలా క్రింద దొర్లి పోయాయి.

శిబిరంలో నిద్రిస్తున్న చాలామంది ఈ అనురాగ అమాంతం లేచి కూచున్నారు. అయితే పహాయ కార్యకలాపాలలో పూర్తిగా ఎటువంటి మెరుపొయిన వారు మాత్రం కదలకుండా అటాగే పడుకున్నారు.

మొరాకోరాజు విదేశ మహామంత్రీ కుమారై అల్లా విచారి రాకుమారి అగాదీర్ శిథిలాలనుంచి 16 నుంది పిల్లలను రాబట్టి తీసుకొని పోయింది.

వీరిలో చాలా చోట్ల పిల్లలను మొన్న గురువారం వాడు పుట్టిన ఒక గంటవాప కరకు ఉన్నారు. అగాదీర్ శిథిలాలను త్రవ్వి మీదట బయటపడ్డ ఒక మహిళ ప్రసవించింది. ఈ బిడ్డను పిల్లల వందరనురాబట్ అస్పత్రిలో చేర్చారు.

వేలేరులో మశూచి!

హనుమకొండ, మార్చి 5. కృష్ణాజిల్లా మాజేరు తాలూకా వేలేరు గ్రామంలో మశూచి వ్యాపించి ఒక స్త్రీ మరణించింది. ఆరోగ్య శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని టీకాలు వేస్తున్నారు.

హక్కుల సంఘాల నివేదికలు

దక్కన్ క్రానికిల్ కేసు 22 తేదీకి వాయిదా

హైదరాబాద్, మార్చి 7. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ దక్కన్ క్రానికిల్ కేసులో హక్కుల సంఘం నివేదికను మార్చి 22 తేదీన చర్చిస్తుంది.

వాణీ రమణారావు, ఎస్. వి. కె. ప్రసాద్ జి. గోపాలరెడ్డి, దక్కన్ క్రానికిల్ కేసులకు సంబంధించిన హక్కుల సంఘాల నివేదికలు ఇవాళ వచ్చినవారి పరిశీలనకు వచ్చాయి. మూడు సందర్భాలలోనూ కేసులను ముగింపు చేయవలసిందిగా సంఘాలు సిఫారసు చేశారు. మొదటి రెండు సందర్భాలలో సంఘాల సిఫార్సును సభవారు ఆమోదించారు.

మూడవది దక్కన్ క్రానికిల్ కేసు పై మార్చి 22 తేదీన చర్చ జరుగుతుందని సభాపతి శ్రీ కాళేశ్వరరావు ప్రకటించారు.

సంఘం సిఫార్సు

హైదరాబాద్, మార్చి 4: గతి జూన్ 22 న విజయవాడ పౌరు ప్రకటనను ప్రకటించిన సందర్భములో దక్కన్ క్రానికిల్ పత్రిక ప్రవర్తనను గూర్చి విచారించి నివేదిక సమర్పించే నిమిత్తము జూన్ 24 తేదీన సభాపతి ఏర్పాటుచేసిన హక్కుల సంఘము వారు కేసును ఎత్తివేయ వలసిందిగా సిఫార్సు చేశారు. ప్రకాశంగారు ఈ సంఘానికి అధ్యక్షులుగా వున్నారు. అయితే మొత్తం 16 గురు సభ్యులలోనూ అయిదుగురు సభ్యులు శ్రీయుతులు ఎస్. కె. వి. కృష్ణమాచారి, యన్. రామభద్రరాజు, వాజేపు గోపాలకృష్ణ, అల్లుయారుకు వాయుడు కృష్ణమాచారి. అవాలోచితముగా తుంటరి ప్రకటనను ప్రచురించినందుకు విరుద్ధముగా, బేషరతుగా క్షమార్పణ ఇవ్వకపోతే దక్కన్ క్రానికిల్ పత్రికా సంపాదకుని సభముందుకు తెచ్చి మందలించాలని కోరుతూ భిన్నాభిప్రాయ నివేదికను సమర్పించారు.

భర్యాదిలు పట్టుబట్ట నందున శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్, జి. గోపాలరెడ్డి కేసును. ఆరోపణలు పూర్వపక్షము అయినందున. వాణీ రమణారావు కేసును మరిన్ని వేళలు అయా కేసుల విచారణకు ఏర్పాటైనహక్కుల సంఘాలు సిఫార్సు చేశాయి

జంతుబలి విరమణ

అనంతపురం జీవకారుణ్య సంఘ కృషి

అనంతపురం, మార్చి 1: పట్టణంలో ఈనాడు పల్లెమ్మ, ముత్యాలమ్మ, జాతరల సందర్భంలో జరిగే కొనసాగుతున్న వేలకొద్దీ గొర్రెలు, కోళ్లు, అ. భా. జీవకారుణ్య సంఘంవారి కృషి మూలంగాను, తాలూకా మేజస్ట్రేటు జారీ చేసిన నిషేధపు ఉత్తర్వులను, తమ ప్రాణాలు కాపాడుకోగలిగాయి. కొయ్యబొమ్మలతో పూజలు చేయడానికి బలివిర్యాహకులు అంగీకరించారు. (వ్య. వి.)

ఉచితం సబ్బు పెట్టె

4 రెక్సోనా రేపర్లను ఇచ్చువారికి

(సామాన్య సైజు)

ఇది మీరు ఎచ్చట లభించునో మీ వ్యాపారిని అడగండి!

త్వరపడండి! సరకు మితముగానున్నది

అమెరికాలోని రెక్సోనా ప్రొ. లి., తరపున: హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారచే తయారు చేయబడినది.

RA 167-X34 TL

భారత వార్తా పత్రికల చరిత్రలో

అన్ని విధాలా అపూర్వం!

మద్రాసునుంచి త్వరలో వెలువడనున్న దినపత్రికలు

డైలీ డిస్పాచ్ (ఇంగ్లీషు)

నవమణి (తమిళం)

రాజకీయాలలో రాజకీయపక్షాలకు అతీతమైన స్వతంత్ర విధానం

వార్తల ప్రకటనలో ప్రజాభిప్రాయమే, ప్రజాక్షేమమే ధ్యేయం

వత్తిళ్లను నిర్వహించే అన్ని తరగతులకు చెందిన ఉద్యోగుల, కార్మికుల యాజమాన్యం

ఏజెన్సీ, అడ్వర్టైజ్‌మెంట్ వివరాలకు క్రింద చిరునామాకు వ్రాయండి

THE MADRAS CO-OPERATIVE PRINTING & PUBLISHING SOCIETY LIMITED
"Admiralty House," MADRAS-28.



ఎదివరకెన్నడూ ఇటువంటి సిరాబుడ్డిని మీరు చూడలేదు

డిజైనులో సరికొత్తది

ఒలకదు పగలదు

PILOT పైలట్ సిరా

ఇప్పుడు అందమైన కొత్త బుడ్డీలో లభిస్తుంది

ఇరిగో ఒరికిపోకుండా ఉండే క్రీము మరియు ఫ్లూ అల్కాలీన్ బుడ్డీ. తిరిగి నింపుకోడానికి వీలుగా లోపల "ఇంక్ వెల్" ఏర్పాటు చేయబడింది. అతి సౌకర్యంగా నైపుణ్యంగా నింపుకోవచ్చు. బుడ్డీని ఒక్కసారి కొంచెం వంచండి. "ఇంక్ వెల్" లోకి సరియైన లోతుకు మీ పెన్‌ను నింపుకోడానికి సిరా చెదుతుంది!

చిల్లరగా వెల ఒక బుడ్డీ రూ. 1/-

మామూలు గాజు బుడ్లలో కూడా పైలట్ సిరా లభిస్తుంది.

గమనించండి: పైలట్ సిరాతోనే పైలట్ పెన్ బాగా రాస్తుంది.

TRADE MARK

ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:
కారలిక్ చాంబర్, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు - 1



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetey Street, Madras-1. Editor; S. Sambhu Prasad, Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.